ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phones: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

సంపుటి 11 : సంచిక 167 * సికిందరాబాద్ 21—3—1971 ఆదివారం * 8 పేజీలు . 18 పైసలు

మే నెలాఖరులోగా రాష్ట్ర విధానసభకు ఎన్నికలు జరిగే అవకాశం

ఏ పిల్ 23 కల్లా వోటర్ల జాబితాలు సిద్ధం చేయాలని కమిషన్ ఉత్తర్వు

న్యూఢిల్లీ మార్చి 20 (పి టి ఐ యు.ఎస్.ఐ)

ఆంధ్ర ప్రదేశ్ విధానసభకు మే నెలాఖరులో అర్థాంతర ఎన్నికలు జరగనున్నాయి.

విధానసభకు ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి చేసిన సిఫారసును రాష్ట్రపతి ఇందిరాగాంధి ఆమోదించినట్టు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

కాంగ్రెస్ లోక్‌సభ్యుడు శ్రీ కిష్టప్ప తీసుకువచ్చిన సమస్యపై పార్లమెంట్ శ్రీమతి ఇందిరాగాంధి సమాధానమిస్తూ ఈ విధంగా చెప్పారు.

లోక్‌సభ అర్థాంతర ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పక్షం ఏకపక్ష మెజారిటీ సంపాదించిన దృష్ట్యా ఆ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సంకల్పించారు. అందుకోసం విధానసభకు అర్థాంతర ఎన్నికలు జరపించాలని ప్రధాన ప్రత్యర్థులను అయిన కోరారు.

ఆంధ్ర ప్రాంతంలోని 27 లోక్‌సభ స్థానాలలోను, 295 స్థానాలలో అధికార కాంగ్రెస్ పోటీకి సన్నాహాలు చేయడానికి తీసుకున్న నిర్ణయం సాధించినట్టు అలంగాణ ప్రాంతంలోని 14 స్థానాలలోనూ మూడు స్థానాలనుమాత్రం నిలుపుకోవాలని నిర్ణయించింది.

వోటర్ల జాబితాల సవరణకు ఉత్తర్వు

మే నెలాఖరులో ఆంధ్రప్రదేశ్ విధానసభకు అర్థాంతర ఎన్నికలు జరపించేందుకు వీలుగా వోటర్ల జాబితాలను సవరించమని ఏప్రిల్ 23వ తేదీ కల్లా వోటర్ల జాబితాలు సిద్ధం చేయవలసిందిగా కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈనెల 22వ తేదీన వోటర్ల జాబితా సవరణ పనులు ప్రారంభమవుతాయని ఎన్నికల కమిషన్ ఎత్తిచూపుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ రోజుల్లో ఇప్పటికే ఉన్న వోటర్ల జాబితాలు సవరణకు ఆధారమవుతాయని కమిషన్ పేర్కొంటూ ఆ జాబితాలను ఎప్పటికప్పుడు సవరించి, ఏప్రిల్ 23 కల్లా సిద్ధం చేయవలసిందిగా ఆదేశించింది.

ఈ సవరణ పనులు పూర్తయిన తరువాత ఏప్రిల్ 23వ తేదీ కల్లా వోటర్ల జాబితాలు సిద్ధమైతే మే నెలాఖరులో ఎన్నికలు జరపవచ్చు.

'పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టేతర ప్రభుత్వం ఏర్పాటు తప్పనిసరి'

అధికార కాంగ్రెస్ నాయకుడు విజయసింగ్ నహార్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 20 (యుఎన్ఐ ఐబి)

బంగ్లా కాంగ్రెస్ వ్యవస్థాపకుడు శ్రీ అజయ్ ముఖర్జీ నేతృత్వంలో ఏర్పడ్డ విధాన శ్రేణి ఇందిరాసమర్థకులను కుదుపుతున్నట్టు శ్రీయుతులు జగజీవన్‌రామ్, సిద్ధార్థ శంకర్ రాయ్, విజయసింగ్ నహార్ తదితర కాంగ్రెస్ నాయకులు తమ సమావేశానికి పోలీసు రక్షణ కోరారు.

శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ జగజీవన్‌రామ్ తదితరులు పశ్చిమ బెంగాల్ గురించి ముందు తీసుకోవలసిన నిర్ణయాలు అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టేతర ప్రభుత్వ ఏర్పాటుకు తప్పనిసరి అని శ్రీ విజయసింగ్ నహార్ విలేకరులతో అన్నారు.

దానిపై చిత్తశుద్ధి కమ్యూనిస్టు పార్టీ, బంగ్లా కాంగ్రెస్, మస్లంలీగ్‌లతో చర్చలు సాగుతున్నాయని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి పదవి స్వీకరించాలని శ్రీ అజయ్ ముఖర్జీని అన్నానంటూ వచ్చిన వార్తలు నిరాధారమైనవి అని శ్రీ నహార్ తెలిపారు.

అధికార కాంగ్రెస్‌తో బంగ్లా కాంగ్రెస్ విలీనం ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

చెకోస్లవాకియాలో తీవ్రవాదులకు జైలు శిక్షలు

ప్రాగ్, మార్చి 20 ఎపి

పెడధోరణులతో మారిన పోలీసులన్ని తలారాలదేనున్నారనేనేంపై యువకులు లేస్తే 18మంది తీవ్రవాదులకు చెకోస్లవాకియాలో విస్తృత శిక్షలు విధించారు.

ఆ తీవ్రవాద బృందం వాయుకునికి కాలుగుసంబంధ్యరాల జైలుశిక్ష విధించారు.

మిగతావారికి 14 నెలలనుండి రెండు సంవత్సరాల వరకూ శిక్షలు విధించారు.

మిడ్నపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నక్సలైట్ పరారీ

మిడ్నపూర్ మార్చి 20 (యుఎన్ఐ)

మిడ్నపూర్ సెంట్రల్ జైలులో గత శుక్రవారం 18వ తేదీన జైలు కానిస్టేబుల్ పై దాడి జరిపి నక్సలైట్లు మర్డర్ జరిగిన కొట్టాడుతో గాయపడి మిడ్నపూర్ సదర్ వాస్తవ్యులో చికిత్స పొందుతున్న 25 ఏండ్ల నక్సలైట్ యువకుడు శ్రీ శంకర్ దాస్‌గుప్తా తీవ్ర అస్వస్థత నుండి పారిపోయినట్టు అధికారులు తెలియజేశారు.

12 కోట్ల వ్యయంతో హరిజనులకు, గిరిజనులకు నివాస గృహాలు

ఆర్థిక మంత్రి వెల్లడి: తాత్కాలిక బడ్జెట్‌కు విధానసభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 20

హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారికి విధాన గృహాలు నిర్మించి ఇవ్వడానికి 12కోట్ల రూపాయలతో ఒక ఎత్తకాన్ని ప్రభుత్వం రూపొందించినది.

వెనుకబడిన వర్గాలకు ఈ తరగతుల వారికి నివాసగృహాల నిర్మాణానికి ఒక సహకార పథకాన్ని త్వరలో ప్రవేశపెడతామని ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కర్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు.

జీవిత బీమా కార్పొరేషన్ వారు ఇచ్చే 12 కోటి రూపాయలతో ఈ పథకాన్ని నిర్వహిస్తారు. ఎచ్చే సంవత్సరం 70 వేల ఇళ్లు నిర్మించి ఒక్కొక్క ఇంటికి 18 వందలు వ్యయమవుతుందని. త్వరలో ఈ పని ప్రారంభమవుతుందని శ్రీ విజయభాస్కర్ రెడ్డి చెప్పారు.

134 కోట్ల శీర్షికలను తొలగించి అరు నెలల తాత్కాలిక బడ్జెటును విధాన సభ ఆమోదించినది అలివ్వడ్డ వివరాలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానమైన స్థాయి సాధించాలంటే అలంగాణ వంటి వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి పనిని ఉంచుతుందని ఆయన అన్నారు.

ప్రజాకాంక్షలతో నిమిత్తం లేకుండా తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పథకాన్ని తయారుచేసి కేంద్రానికి పంపించిన తొమ్మిది కోటలోపేలు ఉన్నారు. అదనంగా మరి కొన్నిటికోట్ల ప్రజాకాంక్షలనుండి కలగాయిస్తున్నారు అర్థమంత్రి చెప్పారు.

తెలంగాణాలో పరిపాలనలకు తగిన వసతి సౌకర్యం అందించడానికి ప్రణాళిక అభివృద్ధి పథకాలు రూపొందించారు. వివిధ నిజాం జిల్లాలలో పథకాలు వచ్చినప్పుడు పరిపాలనలో

"దళిత ప్రగతికాలు నుండి వైదొలగే ప్రసక్తి లేదు"

ఎస్ ఎస్.పి నాయకుడు రాజు సిపిక్ యాదవ్ ప్రకటన

లక్నో మార్చి 20 (యు ఎన్ ఐ)

ఉత్తర ప్రదేశ్ బిహార్‌లలోని సంయుక్త దళ మంత్రివర్గం నుండి తమ పార్టీ వైదొలగ ప్రసక్తి లేదని ఎస్ ఎస్ పి కేంద్ర పార్టీ ప్రకటించింది.

ఉత్తర ప్రదేశ్ విధానసభ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా ఆ ప్రకటన చేసిన ఎస్ ఎస్ పి పార్టీ నాయకుడు శ్రీ రాజ్ సింగ్ యాదవ్ నేడు స్పష్టం చేశారు.

ఆ కూటమి అర్థాంతరంగా నిష్క్రమించాలని ప్రజలు చెప్పిన తీర్పు దృష్ట్యా ఆ ఎన్నికల్లో ఎస్ ఎస్ పి పార్టీ ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రతిపక్ష పాత్ర వహించాలని నిర్ణయించినట్టు ఆయన అన్నారు.

ఈ నెల 27 వ తేదీ తేదీలో జరగనున్న పార్టీ జాతీయ కమిటీ సమావేశం కూడా ఇందుకు సంబంధించి ఆ ప్రకటన చేయవలసిన అవసరాలపైన శ్రీ యాదవ్ అన్నారు.

పెరూలో కొండ చరియలు కూలి వెయ్యిమంది మృతి

లిమా (పెరు మార్చి 20 రాయిటర్)

ఆండీస్ పర్వతాలలో గల పరకాస్ గాక్ గ్రామంలో కొండ చరియలు విరిగి పడి పలువురు మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఉన్న సమాచారం ప్రకారం వెయ్యి మంది మరణించారు.

గ్రామ జనాభా సుమారు 3000 గా ఉన్నది.

ప్రధాని ఇందిరకు అల్జీరియా అధ్యక్షుడు అభినందనలు

అల్జీర్స్ మార్చి 20 (రాయిటర్)

భారత ఎన్నికలలో తిరిగి ఎన్నికైన శ్రీమతి ఇందిరా గాంధీకి అల్జీరియా అధ్యక్షుడు హువారీ బౌమెడియన్ అభినందనలు తెలిపారు.

'కేంద్రంలో మంత్రిపదవి స్వీకరించే ప్రసక్తిలేదు'

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ మార్చి 20

కేంద్రానికి వెళ్లే ప్రసక్తి లేదని, ప్రస్తుతం ఎడపలోనే కొనసాగగలనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

పలు కేంద్రమంత్రులతో చర్చలు జరపడం వ్యాపించిన వదంతులపై మీడియా వెబ్‌టాక్ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి పైవిధంగా సమాధానం చెప్పారు.

ఈ విషయం కింద నాయకులనుండి తనకు ఎటువంటి ఆహ్వానం అందలేదనీ ఆ సూచనలకు ఏమీ తనకు వివరించలేదనీ అయన సమాధానమిచ్చారు.

ఈ విషయం కింద నాయకులనుండి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి పైవిధంగా సమాధానం చెప్పారు.

ఈ విషయం కింద నాయకులనుండి తనకు ఆహ్వానం అందలేదనీ ఆ సూచనలకు ఏమీ తనకు వివరించలేదనీ అయన సమాధానమిచ్చారు.

పంచాంగం

అదివారం మార్చి 21

శ్వసి శ్రీ చాంద్రమాన సౌధారణ నామ సంవత్సర సౌరమాస ఫాల్గుణ కృష్ణ నవమి సాయంత్రం గం 6-44నిల వరకు తదుపరి దశమి పూర్వాషాఢ రాత్రి గం. 9.53 నిల వరకు తర్వాత ఉత్తరాషాఢ వర్జ్యం ఉదయం గం. 7-49 నిల నుండి గం. 9-28 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకుశలేవన్‌కూ, వ్యాపారసంబంధి విషయములకూ గృహ వసతియందు మార్పులకూ, శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలు చేయుటకు ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకుశలేవన్‌కూ, బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపార రంగం:- వెండి బంగారములు స్టాకులు షేరు ధర తగ్గును నూనెలు నూనెగింజలు, ప్రతి, జనవరి యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

ఆదివారం, 21 మార్చి 1971

రాజకీయ రంగంలో "ఫ్యాషన్ పెరేడ్"

విధాన పరిషత్‌లో మొన్న "సోషలిజమ్" ప్రస్తావన వచ్చింది;- ప్రధాని శ్రీమతి గాంధీగారు దేశంలో సోషలిజాన్ని తీసుకు వస్తారని ఆశించడం "భ్రాంతి" అని మాననీయ సభ్యుడు ఒక సారు;- ఆయన మార్క్సిస్టు

సోషలిజమ్ గురించి మాట్లాడటం నేడు "ఫ్యాషన్"గాతయా మరొక సభ్యులన్నారు; ఆయన పార్టీ అధికారకాంగ్రెస్;- కి నూతన పరిభాషలో "కాంగ్రెస్-జ."

వాదం గురించిన ప్రస్తావనకు రాజకీయ రంగంలో హోదా రావడం సంతోషదాయకం;- సాంఘిక జీవ రంగాలున్నాయి;- ప్రతి రంగంలోనూ కాలగమ "ఫ్యాషన్‌లు" నవనవోన్మేషముగా మార్పుపొంది, ప్రజలను రంజింపచేస్తాయి;-జీవనవిధాన రంగాల నించేది రాజకీయ రంగం;-"అమ్మలగన్నయమ్మ" - "ముగురమ్మల మూలపుటమ్మ."- అంతటి ప్రముఖ లో "ఫ్యాషన్'లు ఉండవా?

* * * * * * * *

అటు గాయకులకూ, యిటు శ్రోతలకూ "సామ్యవాదగానం" వినిస్తుంది;- మైమరపిస్తుంది. గుండెలు ఝల్లుమంటాయి.: 'ఫ్యాషన్" మాటలే అనుకుందాము.- పాత ఫ్యాషన్‌కంటె కొత్త ఫ్యాషన్ అనుసరణ వాంఛనీయముకదా? అన్ని ఫ్యాషన్‌లతోపాటు, రాజకీయాలలో కూడా కొత్త ఫ్యాషన్ మాటల నరళిని అన్ని పక్షాల నాయకులూ సాధన చేయాలి;- అన్ని పార్టీలవారూ లో "ఫ్యాషనబుల్"గా ఉండాలి

పటలకంటె చేతలు ముఖ్యమని మాననీయ సభ్యుని భావన ను;- సోషలిస్టు సిద్ధాంతాల భాషానుడికారం పట్టవడడానికే లెడ్డత శ్రమపడాలి;- ముందు "మాట";- పిమ్మట "చేత";- అంతేగదా;- కొత్త ఫ్యాషన్ వచ్చింది; దాని వాడకం మొదటి కర్తవ్యం; ముందు "వాక్కు". తరువాత "అర్థం" అన్నాడు పాత "మోడల్" కవి కాళిదాసు;- అంచేత ఓర్మి అవసరం;- సోష లిజమ్ అనే దినుసు ఎలా ఉంటుందో, దాని వయో. రూప, లావణ్యాలేపాటివో. తెలియనంతవరకూ మాటలే శరణ్యం;- అందరూకలిసి నిరంతరం అలా మాటాడగా మాట్లాడగా చివరకు అదే తెలుస్తుంది;- ఇన్ని ఆలోచనలు వృథా;- ఫ్యాషన్‌ను అనుస రించాలి;- తప్పదు

సోషలిజాన్ని సాధిస్తానని శ్రీమతి గాంధీగారు సెలవిస్తున్న మాటలు వింటూంటే జనియించే "పారవశ్య విభ్రమము" తగదని మార్క్సిస్టు సభ్యుడు హెచ్చరించారు.

* * * * * * * *

ఆయన హితోపదేశంలో చాలా చిక్కు సమస్యలున్నాయి;- "భ్రాంతి' కూడదన్నారు;- భ్రాంతి వాదాన్ని అదిశంకర తగ వత్పాదులు ఆధ్యాత్మిక రంగంలో మున్నెన్నడో ప్రతిపాదించారు;- అప్పటికి మార్క్సిజమూ, సోషలిజమూ, సిద్ధాంతాలను కారల్ మార్క్సుగారు. "కీర్ హార్డీ" గారూ కనిపెట్టలేదు;- కారణం ఒక్కటే:- మార్క్సుగారూ, కీర్ హార్డీగారూ, జగద్గురువు జీవిత కాలానికి చాలా శతాబ్దాల తరవాత జన్మించారు;- "భ్రాంతి" సిద్ధాంతం చాలా పురాతనమైనది;- దానికి మార్క్సిజానికి అనలు పడదు;- మార్క్సిస్టు సభ్యుడు భ్రాంతివాదతాన్ని నిషేధించడంలో ఆశ్చర్యం లేదు.

* * * * * * * *

నేడు మన రాజకీయ రంగంలో సోషలిజమ్ గురించి మాట్లా డడం సరికొత్త ఫ్యాషన్;- అలాగే చేతలలో "విశిష్టాద్వైతాన్ని" అనుసరించడం మరిమరీ తాజా ఫ్యాషన్;- రెండేరెండు ఉదాహర ణలను తీసుకుందాము

[1] తమిళనాడులో డి.ఎమ్.కె. వారు తమ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ విశాసానికి పూర్తిగా వ్యతిరేకులు;- నిన్నటి అర్ధాంతర-ఎన్నికలలో లోక్‌సభ సయోజక స్థానాలలో కనీసం పోటి చెయ్యడానికి కూడా అధికార కాంగ్రెస్‌వారు డి.ఎమ్.కె అది నేతలను చాలా ప్రాధేయపడవలసి వచ్చింది;- బోలెడన్ని సంప్ర దింపులు జరిగాక, సరేనని 10 స్థానాలలో పోటి చేయడానికి అను మతించారు;- ఐతే, విధానసభ ఎన్నికలలో పోటిలో అధికార కాంగ్రెస్ పేరు కూడా వినబడరాదన్నారు;- అధికార కాంగ్రెస్ వారు సరేనని ఎంతవరకూ అనుమతిస్తే అదే మహాప్రసాదమని భావించి, డి.ఎమ్.కె. నాయకుల ఔదార్యాన్ని కీర్తించారు

స్వరాష్ట్రంలో అధికార కాంగ్రెస్ చిరునామా చెరిపివేసిన డి.ఎమ్.కె. వారు, లోక్‌సభలోమాత్రం శ్రీమతి గాంధీగారికాంగ్రెస్ పార్టికి పరమసన్నిహితులు;- అధికార కాంగ్రెస్‌ను నిండుగా సమర్థించి, శ్రీమతి గాంధీగారి జాతీయ నాయకత్వాన్ని శిరసావ హిస్తారు.

ఎందువలన?- ఢిల్లీలో అధికార కాంగ్రెస్ పక్షాన నిలబడి బుజం కలపడం సరికొత్త ఫ్యాషన్;- మద్రాసులోకాదు;- రెండు నగరాల రాజకీయ ఫ్యాషన్‌లూ ఒకటి కావు;- పార్టీ ఒకటేగాని, రెండురకాల ఫ్యాషన్‌లు.

అటువంటి విధానాన్నే "రాజకీయ విశిష్టాద్వైతం" అంటారు.

[2] తెలంగాణా ప్రజాసమితి వారుకూడా అదే రాజకీయ దార్శనిక సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నారు;- లోక్‌సభసమావేశ మైన మొదటి రోజున తెలంగాణా ప్రాంతం సభ్యులు అధికార కాంగ్రెస్ సభ్యులతో కలిసి మెలిసి "ట్రెజరీ బెంచీల"పైన కూర్చున్నారు;- రాజకీయ పరిశీలకులకు ఆశ్చర్యం కలిగింది

ఆ మరునాడు ఒక ప్రకటన వెలువరిస్తూ, తెలంగాణా సభ్యులు మొదటిరోజు సంఘటన కారణాన్ని విశదీకరించారు; సభాంగణం కిక్కిరిసి ఉన్నందున చోటు దొరక్క, అలా కూర్చున్నారట;- ఇంకనుండి వేరే స్థానాలలో కూర్చుంటారట.

ఎక్కడ కూర్చున్నా, ఢిల్లీలో అధికార కాంగ్రెస్‌కు సన్ని హితులుగా ఉంటారు;- అక్కడ అది ఫ్యాషన్;- రాష్ట్రంలో అధికార కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తారు;- నిన్నటి అర్ధాంతరఎన్నికలలో అధికార-కాంగ్రెస్‌అభ్యర్థులతో పోటిచేసి బ్రహ్మాండమైనవిజయాన్ని టి.వి.ఎస్. వారు సాధించారు.

రాజకీయాలలో విశిష్టాద్వైతం నేటి ఫ్యాషన్.

* * * * * *

సమకాలీన రాజకీయాలు అర్థం కావడంలేదని ఎవరూ వాద వడనక్కరలేదు; అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం "అభివృద్ధి నిరోధక చర్య;"- రాజకీయాల సంరంభానికి ఒక అర్థం, ప్రయోజనం, ఉండాలనే నియమం ఎక్కడుందు? రాజకీయ సంరంభాన్ని ప్రజలు అనుభవించాలిగాని, అర్థం చేసుకోవాలనే తాపత్రయం దేనికి?. అసందర్భ రాజకీయాలే నిజానికి మంచివి;- వాటితో రెండు బాధలు పడనక్కరలేదు;-వాటిని అనుభవించాలి;- అదొక్కటే బాధ;-అర్థం చేసుకోవలసిన బాధలేదు;- అంతవరకూ హాయి;- ఎక్కడికక్కడే సంతోషించాలి ప్రజలు.

* * * * * * *

తాజా ఫ్యాషన్‌లను అనుసరించేవారు సుఖపడతారు;- ఉదా హరణకు అధిక ధరల బెడద ఉంది;- వాటిని తలుచుకునిఎందుకు బాధపడాలి?- నిత్య జీవనావసర వస్తువులకు మాత్రం కోర్కె లుండవా?- ధరలు పెంచుకోవడం తాజా ఫ్యాషన్ అని దినుసుల భావన;- అంచెత రోజురోజుకూ ఖరీదులు పెంచుకుని "ఫ్యాషను బుల్"గా తయారయాయి;-ఆ దృక్పథం నుండి అర్థంచేసుకుంటే ధరలు పెరగుతున్నందుకు మనమంచరమూ సంతోషించాలి;- వస్తువులకు నోరులేకపోయినా సరదాలుండవా?

* * * * * *

కాలం మారింది; ఐదుపదులు నిండిన "యువకుడు" "గరూ" షర్టులు ధరిస్తున్నాడు;- పదహారువిందలో "గండస్థలం నుండి దవడ వరకూ' సాంద్ర రోమరాజి పెంచి, "చెంపస్వరాలు" ధరి స్తున్నాడు;- అదొక వెడుకు;- ఆనందం;- ఫ్యాషన్;- రసవిహీన జీవితంలో నూతనత్వంకోసం అందరూ తహతహలాడుతున్నారు;- కొత్తరకం కేశాలంకరణ;- వస్త్రధారణలో వింత సొబగులు;- అదు నాతనాహార పదార్థాలు;- పానీయాల రోచిర్నివహం: తాపలనింది నిజమైన సుఖం కాదు;- వింతగా, అదొక రకముగా కనబడ అందరినీ ఆకర్షించాలి.

* * * * * *

రాజకీయ రంగంలో "ఫ్యాషన్"లు కూడా అదే సూత్రాన్ని అనుసరించి. క్షణక్షణం మార్పు చెందుతున్నాయి;- దూరముగా నిలబడి సరదాగా తిలకించే వారికి బోలెడంత వినోదంలభిస్తుంది;- "ఫ్యాషన్ పెరేడ్"ను చూసి ఆనందించాలి గాని మెదడుకు పని కల్పించరాదు.

పుజీబుర్ ప్రకటన

(1వ పేజీ తరువుయి)

ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు పాకిస్తాన్ కనిపెరించిదానికివారు ఏంతటి త్యాగాలకైనా వెనుదీయరు అని ఆ యన పేర్కొన్నారు

ఉదేవ్‌పూర్ కాల్పులలో గాయపడిన అనేకమందికి కర్ఫ్యూవల చికిత్సచేయడం సాధ్యంకాలేదని ఆయన అన్నారు

ఈ కాల్పులలో కనీసం 30 మంది మృతి చెందారని చూసినవారు చెప్పారు

సైనికులు ఆహార ధాన్యాలను తీసుకు వెళుతున్నపుడు గ్రామీణులు అడ్డుకోగా వారిపై కాల్పులు జరిపారని పార్శ్వ వారా సంస్థ తెలియజేసినదని ఎ ఎఫ్. పి తెలి పింది

సైనికులు గ్రామీణులను వెంట తరిమా రని, కొందరు స్త్రీలను పిల్లలను చిత్రహిం సలు పెట్టారని ఈ వార్తా సంస్థ తెలియ జేసింది

గాయపడినవారిని తీసుకు వచ్చేందుకు ముజిబుర్ రహమాన్ పంపిన అంబులెన్స్ వ్యాన్‌ను సైనికులు అవరోధించారు

వ్యాన్ ఒక అడుగు ముందుకు కదిలినా అందులోవారందరినీ కాల్చివేస్తామని సైనికులు బెదిరించారని వ్యాన్ వెంట వెళ్లిన ఒక వైద్య విద్యార్థి చెప్పాడు

కాల్పులవల్ల ప్రజలను లొంగదీసుకో గలమనివక్రమపాకిస్తాన్ అధికారులు భావిస్తే వారు మూర్ఖత్వంలో ఉన్నారని దేవ్‌పలిసి ఉటుంది" అని ముజిబుర్ రహమాన్ అన్నట్లు రాజా చేతార్ కేంద్రం ఎటిం చి ది

బంగ్లాదేశ్‌ను తూర్పు పాకిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలని ఆమ రజాలలో తూర్పు బెంగాల్ జాతీయులు షేక్ ముజిబుర్ రహమాన్‌కి విజ్ఞప్తిచేసారు

స్వాతంత్ర్య ప్రకటనకు ఇదే తరుణ మని వారు అన్నారు

భుట్టో ప్రకటన

రేపుగాని ఎల్లుండిగాని తాను కరాచి నుండి ఢాకాకు బయలుదేరి సత్తానని పీపుల్స్ పార్టీ నాయకుడు భుట్టో అన్నట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది

అధ్యక్షుడు యాహ్యాఖాన్ నుండి తనకు సంతృప్తికరమైన సమాచారం అంది చినదని ఆయన అన్నారు

కరాచి: (రాయిటర్) తూర్పుపాకిస్తాన్ వాయకులతో జరుపుతున్న చర్చలలో అధ్యక్షుడు యాహ ఖాన్ పట్టిమ పాకిస్తానును 'అమ్మివేసి" ధోరణి అనుసరిస్తే సహించబోమని భుట్టో అన్నారు

తాము ఢాకా పరిణామాలను తీవ్రంగా పరిశీలిస్తున్నామని పరిస్థితి నెదుర్కొనేం దుకు పూర్తి సన్నద్ధతతో ఉన్నామని పార్టీ ప్రధాన కార్యదర్శి జె ఎ రహీం అన్నారు

అధికారాలను పూర్తిగా షేక్ ముజిబుర్ రహమాన్‌కు అప్పగిస్తే పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ఒకటి రెండు రోజులలో తాత్కాలిక మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవచ్చని ఇక్కడ కొన్నివర్గాల వారు భావిస్తున్నారు

యాహ్యాఖాన్ చర్చలపై సి.పి.ఐ ఆందోళన

న్యూఢిల్లి మార్చి 20 (యు ఎన్ ఐ)

తూర్పు పాకిస్తాన్‌కు మరిన్ని సైన్యా లను పంపాలన్న పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ప్రతిపాదనపట్ల మితవాద కమ్యూనిస్టుపార్టి కేంద్ర కార్యవర్గం ఆందో ళన ప్రకటించింది

"తూర్పుపాకిస్తాన్‌లో ప్రజా వెల్లువను అణచివేసేందుకు పశ్చిమ పాకిస్తాన్‌ను ది మరింతగా సైన్యాలను పంపుతున్నారు తూర్పు బెంగాల్‌లో ప్రజాస్వామ్యరేకతకు గురైన ఇస్లామాబాద్ ప్రభుత్వం పట్టి రక్తపాతం సాగించేందుకు వెనుకాడదని ఆందోళన కలిగిస్తోంది" అని కార్యవర్గ ప్రకటనలో పేర్కొ న్నారు

తూర్పు పాకిస్తాన్‌లో నైతికస్థైర్యం అడుగం టి జనతకు ఉన్నట్టి కనిష్టస్థాయికి పాకి స్తాన్-భారత సంబంధాలలో నూతన శకం అరంభమయ్యే అవకాశాన్ని సూచిస్తున్న దని" కార్యవర్గం వివరించింది

దీనిపై నిర్ణయం గైకొనవలసింది పాకి స్తాన్ ప్రజలేనని పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకునే ప్రసక్తే లేదని కార్యవర్గ ప్రకటనలో పేర్కొ న్నారు

అసెంబ్లీనుండి ప్రత్యేక వాదుల వాకౌట్

(1వ పేజీ తరువుయి)

లేవదీసిన రాష్ట్రపతి ఉత్తర్వులోని ఆదేశ నిబంధనను పూర్తి చేయనిదే బడ్జెటుపై వోటింగ్ జరగడానికి వీలేదని ఆయన వాదించారు

అభ్యంతరం

ఈవిషయంపై స్పీకరు ఆర్థిక మంత్రి అభిప్రాయమేమిటని అడుగగా శ్రీ సి. సి. రావు (ఇండి), శ్రీ కె. అచ్యుతరెడ్డి (టి పి ఎస్) పాయింట్ ఆఫ్ ఆర్డరుపై తర్కించుకోవడానికి వీలేదన్నారు స్పీకరు పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవనెత్తిన సభ్యుడినే వివరణ కోరి అతర్వాత రూలింగ్ ఇవ్వ డానికి సభా నియమాలు అనుమతిస్తాయని సభ్యులు అన్నారు

సభ్యత్వ ప్రమేయాన్ని తీసుకువచ్చారు కాబట్టి రూలింగు ఇవ్వడానికి ముందు అవ తలివడం అభిప్రాయమేమిటో తెలుసుకో వాలని స్పీకరు శ్రీ బి. సుబ్బారెడ్డి అన్నారు

ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి పరిస్థితిని వివరిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు ప్రకారం బడ్జెటులో ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల ఆదాయ వ్యయపట్టికలు వేర్వే రుగా చూపించవలసి ఉంది అని అదే జాబ్ని పాటించడం జరిగిందని అన్నారు

వేర్వేరు అంకెల వివరాలు విధానసభ పాలకీయ సమాచారానికి నివేదించాలని రాష్ట్రపతి ఉత్తర్వులో ఎక్కడాలేదని ఆయన అన్నారు స్పీకరుగారి విధాన సభగాని చేసే సూచనను పురస్కరించు కొని ప్రాంతీయ సంఘం బడ్జెటు పరిశీల నకు పూనుకోవడానికి అవకాశం లేదని ప్రాంతీయ సంఘం పరిశీలించిన తర్వాత కూడా నివేదిక పరిశ్వాసానికి వెళ్లుతుంది తప్ప విధాన సభకు కాదని ఆర్థిక మంత్రి అన్నారు.

బడ్జెటును ప్రాంతీయ సంఘం ముందు పరిశీలనకు పెట్టవలసిన బాధ్యత పరి శ్వాసిదని బడ్జెటుపై ప్రాంతీయ సంఘం అభిప్రాయాలను నేరుగా విధాన సభకు నివేదించే ప్రసక్తిలేదని శ్రీ విజయభాస్క రరెడ్డి అన్నారు

స్పీకరు సూచన

ఇదివరకు ఒకసారి ఈ విషయం సభలో ప్రస్తావనకు వచ్చి నప్పుడు ప్రాంతీయసంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయించి మార్చి 18 లోపుగా కాలానికల్లా నివేదిక పంపించేటు చూడాలని స్పీకరు ప్రభుత్వాన్ని ఆదేశించారని శ్రీ రామచం ద్రారెడ్డి ఈ సందర్భంలో గుర్తు చేసారు

నిధులనియమాల ప్రకారం తాను బడ్జెటు పరిశీలనను వాయిదా వేయడానికి వీల్లేదని తాను లోగడ కూడా స్పష్టం చేశానని, అయితే, సభ్యుల హక్కులను సంరక్షిం చడానికి ప్రాంతీయ సంఘం సమావేశం జరిపించి మార్చి 19 లోపుకైనా బడ్జెటు పరిశీలన పూర్తిచేయ గలిగేటు చూడాలని సూచించానని స్పీకరు శ్రీ సుబ్బారెడ్డి వివ రించారు

ఆ తర్వాత స్పీకరు రాష్ట్రపతి ఉత్త ర్వును నిబంధనలను చదివి వినిపించి ఏ విధంగా వచ్చి అరు మాసాల కొసం ఆదాయపు జాబితా పద్దుపై మాత్రమే వోటింగును కోరుతున్నదని అన్నారు ఈ లోపల ప్రభుత్వం సమగ్రమైన బడ్జె టును సభకు సమర్పించవలసి ఉంటుందని ఆయన అన్నారు

తాను ప్రాంతీయ సంఘం అధ్యక్షునితో మాట్లాడానని ఆయన సమావేశాన్ని మార్చి 18న ఏర్పాటు చేసినట్టు తెలిపారని సమా శేషం లేదీ నిర్ణయించిన తర్వాత ఇప్పుడు మార్చిదం జాగుండదని ఆయన అన్నా రని స్పీకరు తెలియజేసారు

పొరపాటున తనకు నిబంధన తెలి యకపోవడంవల్ల బడ్జెటును ప్రాంతీయ సంఘానికి నివేదించడం జరుగలేదని ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి తర్వాత ఒప్పుకున్నారు

జరిగిన పొరపాటు తెలియడంతోటే సర్దుకోవడం జరిగిందని, ప్రాంతీయ సంఘాన్ని త్రోసి రాజనడం మాత్రం ఉద్దేశం కాదని ఆయన అన్నారు.

అవ్యవధిక బడ్జెటు సమావేశానికి ఉప క్రమించవచ్చునని అర్థికమంత్రి స్పీకరును కోరడంతోటే శ్రీ రామచంద్రారెడ్డి లేచి అంతఅయిపోయినతర్వాత పోస్టుమార్టమ్" లేయడం కాదు సం ప్రాంతీయ సంఘం ఉన్న దని అన్నారు. ప్రాంతీయ సంఘం ఉదయ సాయంత్రం సమావేశమవుతున్నది. అంతకు ముందే వోటింగ్ పూర్తి అయితే అది పోస్టుమార్టమే అవుతుంది అని ఆయన అన్నారు

శ్రీ ఎ మదనమోహన్ (టి పి ఎస్) కూడా అభ్యంతరం తెలుపుతూ నియ మాలను సడలించడమో లేదా జరిగిన తప్పిదాన్ని ఒప్పుకొని పరిహా రాలను వెదుర్కోవడమో ఏదో ఒక్క మార్గం అనుసరించాలన్నారు.

బడ్జెటు సమర్పణ జరిగిన రెండవ రోజే తాను ప్రాంతీయ సంఘం అధ్యక్షు నితో సమావేశం ఏర్పాటు చేయమని చెప్పానని శ్రీ విజయభాస్కర రెడ్డి అన్నారు

ప్రాంతీయ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కోదాటి రాజమల్లు మాట్లాడుతూ అధ్యక్షుడు శ్రీ లొట్టాకాపు అనారోగ్య మితో ఉన్నారని కొన్ని స్పష్టీకరణలు అందక పోవడమే సమావేశం ఏర్పాటు చేయాలని అనుకున్నారని, తాను మార్చి 18న సమావేశం ఏర్పాటు చేయవల సిందిగా సూచించానని. అయితే టి పి ఎస్ సభ్యుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి మరికొందరు సభ్యులు ఆ రోజు తమకు సావకాశం ఉండదని చెప్పారని అందులో ఆర్థిక మంత్రి ప్రాంతీయ సంఘాన్ని త్రోసిరాజ నడమేలేదని అన్నారు

ప్రాంతీయసంఘం నివేదిక వచ్చేదాకా వోటింగ్ జాయిదా వేయాలని శ్రీమతి ఈశ్వరీబాయి అన్నారు తన సూచనను అంగీకరించవలదన్న కారణంపై ఆ మె వాకౌట్ చేసారు. ప్రాంతీయ సంఘానికి ఇవిన మర్యాద కూడా చూపివ్వరు. తమ పార్టీ వర్గంలో వాళ్లున దలచుకోలేదని అటూ శ్రీ రామచంద్రారెడ్డి తమ పార్టీ సభ్యులు పెండరాగా నిలి సుంద వివ్మ్రా పించారు

అతర్వాత ఆర్థికమంత్రి వర్పుకు సమా ధానం చెప్పారు.

ముక్తిసాధనకు మానవసేవయే సరియైన మార్గము

కలగర సుబ్బారావు వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవుర, మార్చి 20

గుంటూరు జిల్లా మునిపల్లి సి ప్రభు నికేతనము' వ్యవస్థాపకులు శ్రీ కలగర సుబ్బారావు నాగార్జున సాగరు కెప్ అధ్య క్షుగా ఏర్పాటు చేసిన సభలో వసంగిస్తూ మానవుడే దేవుడని తాను దేవుడని మర్చి పోయి దేవుడే తానుకొని పొరపాటు పడినాడని అందువలననే మానవుడు పతనమైనాడని పతనావనలో బాధ్యా వహించడంలో తన పొరపాటుగా దేవుని సృష్టించుకొని రాగద్వేషములు అంటగట్టా డని, తానే దేవుడని మానవుడు తెలుసు కొనుటయే ముఖ్యమని అన్నారు

వరుండాడు దైవాన్ని చూడగలుగుటమే సాధన అనీ ఈ సాధన లేని చూపించిన వాళ్ళందరని దేవుళ్ళుగా చేసి గుడులను చర్చిలను మసీదులలోను బందించారనీ వాళ్ళ జీవితాలను అనుసరించుటకు బదులు పూజిస్తున్నారనీ ఇది తప్పనీ ఆయన అన్నారు

"ఈ మహాభావులకు మతాలులేవు అని మనము కల్పించినవే వారిని అనేక బందాలనుండి విడుదల చేసి వారి అడుగు జాడలలో నడిచినప్పుడుకాని మానవ జాతి సమస్యలు పరిష్కారము కావు మానవ సేవయే మాధవ సేవ వరులకైన జీవించుట మోక్షము నాకై జీవించుట బంధం అందుకే మానవ సేవే ఏకైక సాధనగా పెట్టుకోవాలి" అని ఆయన అన్నారు

బెంగాల్లో మార్క్సిస్టులకు మితవాద కమ్యూనిస్టుల సహాయనిరాకరణ

దౌర్జన్యకాండకు స్వస్తి చెబితేనే చర్చలకు ఆస్కారం ఉన్నట్టు రాజేశ్వరరావు షరతు

న్యూఢిల్లీ మార్చి 20 [యు ఎన్ ఐ]

పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వం ఏర్పా టుకు తోడ్పడవలసినదని మార్క్సిస్టు పార్టీ తనిన విజ్ఞప్తిని మితవాద కమ్యూ నిస్టు పార్టీ నేడు దాదాపు నిరాకరించినది

బెంగాల్ ప్రజలకు ఇక్కట్లను కొని తెచ్చే కాంగ్రెస్ పాలనరాకుండా జాతీ య పక్షస్వామిక ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా తనతో సహకరించవలసినదని కోరుతూ మార్క్సిస్టుపార్టి ప్రధాన కార్య దర్శి శ్రీనుందరయ్య పంపిన టెలిగ్రామ్‌కు మితవాద కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్య దర్శి శ్రీసి రాజేశ్వరరావు నేడుసమాధానం పంపారు

"మీరు చెప్పినదానిలో మీకు విజ్ఞాన విశ్వాసముంటే, దౌర్జన్య విధానాన్ని స్వస్తిచెబుతామనీ ఉత్తరపారీల కార్యకర్త లను, వాయకులను నిర్మూలించే పద్ధతిని విరమించుకుంటామనీ బహిరంగంగా ప్రక టించాలని మార్క్సిస్టుపార్టి ప్రధాన కార్య దర్శికి శ్రీరాజేశ్వరరావు సలహా ఇచ్చారు

దానికి అంగీకరిస్తేనే "మన ఉభయ పార్టీలమధ్య ఇతర పార్టీలమధ్య చర్చలకు అవకాశం ఉంటుందని శ్రీరాజే శ్వరరావు షరతు విధించారు

తనకు టెలిగ్రామ్ అందకపూర్వమే శ్రీ సుందరయ్య దానిని ప్రకటించి అందరికీ అందచేయడం విచారకరమనీ, ఆయన ఆ విధంగా ప్రకటించినందువల్ల తానుకూడా ముందుగానే సమాధానాన్ని ప్రకటిం చవలసి వస్తున్నదనీ శ్రీ రాజేశ్వర రావు చెప్పారు

తామవక్ష ప్రజాస్వామిక శక్తుల ఐక్య తను భగ్నంచేసే కార్యకలాపాలను ఒకవైపు నేడికి కొనసాగిస్తూ మరోవైపు ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో పాలనాధి కారాలు చేపట్టడానికి తమ సహాయం కోర డం అశ్చర్యకరమనీ శ్రీ రాజేశ్వరరావు వ్యాఖ్యానించారు

తమ పార్టిని, ఇతర వామపక్ష పార్టీ లను కూడా "విదోహ"లను నిందిస్తున్నా రనీ అంతేకాక పార్టీ కార్యక్రమంపై ఎన్నికల అనంతరంకూడా దాడులు కొనా సాగినున్నాయని మార్క్సిస్టుపార్టిపై శ్రీరాజే శ్వరరావు ఆరోపణచేసారు

మార్క్సిస్టుపార్టి చర్యలవల్ల కలకత్తా లోను నగర పరిసరాలలోనూ తమ పార్టీ కార్యకర్తలు 1800 మంది ఇప్పు డాశ్ర యించి వేరెచోటకు పోవలసి వచ్చినదని శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు

తెలంగాణా కాంగ్రెసును అభిమానించే విద్యార్థుల యువకుల సమావేశం

హైదరాబాద్ మార్చి 20

ఇటీనగరంలో తెలంగాణా కాంగ్రెస్ విధానాలను ఆశయాలను అభిమానించే విద్యార్థులయువకుల సమావేశం ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5గంటలకు తెలం గాణా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగు తుందని వివిధ కళాశాలల విద్యార్థి సంఘం కన్వీనరు శ్రీయుతులు రామరాజ్ పి రామచందర్ కమలామనోహర్. డి శంకర్. ఎయిజుద్దీన్‌లు తమ సంయుక్త ప్రకటనలో తెలియజేశారు

గిరిజనులకు నివాస గృహాలు

(1వ పేజీ తరువుయి)

ఇందిరాగాంధీ కూడా ఈ నవిషా కార్య క్రమంలో పాల్గొనుచున్నారని అందువల ఈ విషయంలో ఎవరికీ ఎట్టి సందేహం ఉండనవసరంలేదని అయన అన్నారు

తెలంగాణా సమస్య ఆంధ్ర సమస్యఅని ఈ ప్రాంతం రెచ్చగొట్టడం కాంక్షించారు ఈ ప్రాంతం సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా పెటుకొనాలని ఇక్కడ ఉంటేనే ఇది సాధ్యమని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని అర్థిక మంత్రి వివరించారు.

నాగార్జునసాగర్, కాలువలు పూడిక పూడుట నీటిపన్ను వసూళ్ళ ఉద్యోగ నియామకాలు సాంకేతిక అర్థికపరిస్థితి వంటి అంశాలను ప్రస్తావించి వివరించారు

మునిసిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపకార పడుతున్నదన్న విషయాన్ని అయన అందించారు మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితులను పరిశీలించి తగు సిఫార్సులు చేయడానికి ప్రభుత్వం ఒక నివుకల కమిటీని నియమించిందని ఈ కమిటీ సిఫార్సుల అనుసరించి ఒక కోటి రూపాయలు కేటాయించినదనీ అయన తెలిపారు.

దొంతి ప్రాంతంలో వ్యాధుల నివారణకై విజ్ఞప్తి

అర్యా,

మెదక్ జిల్లా సర్వాపూర్ తాలూకా దొంతి గ్రామములో విపరీతముగా చెలరే గిన దోమలవల్ల మలేరియాలు జ్వరాలు మొదలైన అనేక వ్యాధులకు గురి అవు తున్నారు ఇంతవరకు ఈ గ్రామంలో దాదాపు 600 మంది కొద్దికాలు వ్యాధివల బాధపడుతున్నారు 150 మందికి జ్వర వ్యాధి సోకింది ఈ దోమలవలన గ్రామ ప్రజలందరు రోగులగుటకు అవకాశం ఉన్నది

ఈవిషయమై ఆరోగ్యశాఖ అధికారులు మా పేద ప్రజల మొరలాలకించి అవసర మైన చర్యలు గైకొనగలరని కోరుతు న్నాము

టి వెంకట్రాములు,

దొంతి

* * *

రెజిమెంటల్ బజార్ రోడ్డుదుస్థితి

అర్యా,

సెంట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ వద్ద సెంట్ మేరీ హైస్కూల్ వద్దవున్న రోడ్డను 3 4 నెలలకిలం కార్పొరేషన్‌వారు బాగుచేసే ఉద్దేశ్యంతో గుంటలు త్రవ్వినారు కాని తానిని బాగుచేయక అగుంటలను అలాగే వదలివేయడంవల్ల రోడ్డపై రాకపోకలకు విలులేక చాలా ఇబ్బంది కలుగుతున్నది.

కార్పొరేషన్‌వారు ఆ గుంటలను పూడ్చి రోడ్డను బాగుచేసి ప్రజల రాకపోక లకు అందరాకపోకలకు సౌకర్యము కలుగుచేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాము

ఎమ్ బాబురావు

తదితరులు

సికింద్రబాద్

* * *

అంబర్ పేటలో నీటి ఎద్దడి

అర్యా

అంబర్‌పేట నగరాలలో కొన్ని బోర్లు నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నది ముఖ్యంగా అంబర్ పేటలో ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది ఈ బస్తీలో జనసంఖ్య చాలా ఎక్కువ నల్లాలు తక్కువ ఉన్న నల్లాలలో కూడా నీరు సరిగా రాదు. చాలా సన్నగా వస్తుంది ప్రజలు నీళ్ళ కొరకు గంటలతరబడి నిలబడి నిరాశతో తిరిగి పోవలసి వస్

ఆంధ్రభూమి వివిధ వార్షికసంచిక

ఆదివారం 21-3-1971

మణిపూస

మంజుల నర్తనశాలలో అడుగు పెట్టే సరికి అక్కడ రామవాదార్య తమ శిష్యులతో పట్టుకున్న రాగితాలను చూపించి ఏవో చెబుతున్నారు ఎదురుగా తివాసీమీద కూచున్న శిష్యబృందానికి

"రామ్మా! మంజులాదేవీ! మన బృందం నేపాలో ప్రదర్శనలు యివ్వటానికి ప్రయత్నం అనుకుంటోంది గదే! హాసులు అనుమతి పత్రాలు వచ్చాయి" అన్నారు రామవాదార్య "చాలా సంతోషమండి" అన్నది మంజుల వాళ్ళ లో ఎదురుగా ఉన్న నిలువెత్తు నటరాజ విగ్రహానికి నమస్కరించి వచ్చి తివాసీ మీద కూర్చున్నది

రమణ నటరాజు కుమార్, సోమేశ్వర్ కూడ అక్కడే ఉన్నారు. కమలాబాయి యింకారాలేదు

"వచ్చే శుక్రవారం నాడే బయలు దేరాలి మనం." అన్నారు రామవాదార్య

"వ్యవధి చాలదేమో!" అన్నది మంజుల

"అన్నీ సిద్ధంగానే ఉన్నాయిగదమ్మా! ప్రభుత్వం వారితో పని మరి ఉన్నవ్యవధిలోనే మనం తయారు కావాలి" అన్న గురువుగారి మాటలకు మిగిలిన వారిదీదరూ అంగీకరించారు

"నరనాళాల"ఒక ఆదర్శవంతమయిన నృత్యశాల కేంద్రం కళ కళకోసమే కాకుండా ప్రజలకోసం కూడా నని నాట్యాచార్య రామవాదార్య నమ్మకం. ఆ ప్రదర్శనంతోనే ఆయన భారతీయ నృత్యకళలో ను వసిద్ధమయిన కూచిపూడి నాట్యము నేర్చుతూ అనేక మంది శిష్యులను తయారు చేశారు

నాట్యం నేర్చటమేకాకుండ అప్పుడప్పుడు తన బృందంతో ప్రదర్శనలు కూడా యిస్తుంటారు

వారి బృందంలో అందరికంటెచిన్నది మంజుల ఆమెకు యిరవయి నంవత్సరాలు నిండినవి స్నిగ్ధమోహనరూపము ఆమెది. వచ్చిని శరీరచాయ లతవంటి శరీరం, ఆకర్షణీయమయిన ముఖం అందమయిన-తళుకు ఆమెఅవిరళాలంలోనే నాట్యరాజి కావటానికి దోహదం చేసినయి

రామవాదార్యకు మంజుల యెడల ప్రత్యేకమయిన అభిమానం మంజుల గురువుగారి పెంపుడుకూతురు అటూ ఉంటారు. నటరాజు, సోమేశ్వర్, వారి మాటలకు రామవాదార్య హాయిగా నవ్వుతారు

తల్లిఅయినా తండ్రి అయినా గురుదేవులేనని భావించుకుంటుంది మంజుల ఆమెకు నా అని చెప్పుకోదగ్గ వారెవరూ లేకపోవడం, రామవాదార్య ఆమెపట్ల చూపుతున్న అపారమయిన అభిమానానికి కారణం

గురువుగారితో నహా మొత్తం ఏడుగురు వారి వర్తమాన బృందం. వారిదే వర్తి ఒక్కటా, నృత్య, వాద్య, సంగీతశాస్త్రములలో నిష్ణాతులనే చెప్పాలి

ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం ప్రదర్శనలకు కావలసిన వస్తుసామాగ్రి శుక్రవారం రోజున హౌరా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు కలకత్తాలో రైలుమారి రోజున్నర ప్రయాణం చేసి అస్సామలోని నిలిగురి చేరుకున్నారు.

అక్కడ దిపెన్నుకు చెందిన అధికారులు వారికి స్వాగతంచెప్పి, వత్యేక సైనిక శకటాలలో కొనును ఎక్కారు

కొండల మీదుగా కిరాకారణ్యాల మధ్యగా ఎన్నో మైళ్ళు ప్రయాణం చేశారో వారికి తెలియలేదు మధ్యాహ్నం రెండుగంటల వేళకు నిర్ణీత ప్రదేశానికి చేరుకున్నారు

స్నానాదికాలు ముగించుకని మెస్సులో భోజనంచేసి విశ్రాంతి తీసుకున్నారు బడలికతో ఒక కునుకుతీసి లేచేసరికి అయిదు గంటలయింది

బృందంలోని వారందరికీ తేనీరు అందించబడింది ప్రయాణపు ఒడలికి తీరగానే ప్రకృతి దృశ్యాల మీద కు మళ్ళింది వారి మనసు

ఎటు చూచినా అంబరమును చుంబించే పర్వత శిఖరాగ్రములు పచ్చని వృక్షములతో నిండిన లోతయిన లోయలు, తల్లని మంచుతో కప్పబడిన కొండలు, దూరాన ఆకాశములో కొండల మాటున అస్తమించబోతున్న సూర్యుడు మొదలయిన దృశ్యాలను చూస్తూ వారు పులకించిపోయారు మంజులాదేవి ఆనందంతో పరవశించిపోయింది

ఆ నాటికి ప్రదర్శన ఏమీ లేదు పూరిగా విశ్రాంతి, మర్నాడు మధ్యాహ్నం సైనికులకు వినోదమయంలో నాట్య ప్రదర్శన యివ్వవలసిందిగా అధికారులు కోరారు

ఆధునిక నాగరిక ప్రపంచానికి అక్కడి సైనికులు జీవితానికి చాలాదూరం ఎముకలుకొరికే చల్లగాని, ధారాపాతంగా కురిసే వర్షాన్ని, హిమపాతాన్నిగాని లెక్కచేయకుండ అహోరాత్రములూ మాతృదేశరక్షణకయి అప్రమత్తులయి సరిహద్దులను కాపాడే వీరజవానులు అక్కడి సైనికులు దేశరక్షణేవారి ధ్యేయం

అన్నటి సైనికులలో విభిన్న సంస్కృతులు కలవారు భిన్నభాషలవారు, వివిధ మతాలవారు ఉండడం సహజం అందరినీ రంజింపచేయడమే రామవాదార్య నాట్య బృందము యొక్క లక్ష్యం

లైటింగు స్లైడ్, మైకులు వంటి ఆధునిక సౌకర్యములు ఏమీలేవు అక్కడ అయినా ప్రకృతి ప్రసాదించిన వెలుగులో అడుగుపెట్ట ప్రదర్శనలు యివ్వటానికి తగిన ఏర్పాట్లు జరిగినయి

మధ్యాహ్నం ఒంటిగంటకు వివిధ హోదాలుగల సైనికులు. సైనికాధికారులు ప్రదర్శనన్నలానికి చేరారు.

అక్కడి శిబిరానికి కెవెను నాట్యబృందాన్ని ముందుగా సైనికులకు పరిచయంచేస్తూ మాట్లాడారు రామవాదార్య హిందీలో తమ బృందం యొక్క ఆశయాలను గురించి చెప్పారు

ఆ తర్వాత ప్రదర్శన ప్రారంభమయింది. రంగురంగుల దుస్తులతో, కళాకారులు బృందగానంచేస్తూ ప్రార్థనగీతం పాడారు. భామాకలాపం, దశావతారాలు ప్రదర్శించారు భామాకలాపంలో సత్యభామగా అభినయించిన మంజులాదేవి యొక్క హావభావ ప్రకటనలకు సైనికులు ముగ్ధులయ్యారు

దశావతారముల ప్రదర్శన కూడా వారిని బాగా అలరింపజేసింది తరువాత కొన్ని దేశభక్తి కీర్తనాలు అభినయింపడుతూ నాట్యం చేశారు "భజవాన్, జెకిసాన్" అన్న పాటను హిందీలో పాడుతూ అభినయిస్తుంటే సైనికుల ఆవేశంతోనూ,ఆనందంతోనూ కరతాళధ్వనులు చేశారు

తరువాత పంజాబీ జానపద నృత్యములలో సుప్రసిద్ధమయిన బాంగ్రా నృత్యం చేసినప్పుడు సైనికులు ఉత్సాహంతో గంటలు చేశారు. తెలుగుజానపద గేయాలు కొన్ని పాడి అభినయించింది మంజుల ఆమె పాడిన వాటిలో "మిక్కిలి జాన్నతోటలో" అన్నపాట ఒకటి

వేర్పిక కలలోని అన్ని తరగతుల వారిని సంతోష పరచటమే తమ ఆశయమని, అట్టి కృషి సలిపించినందుకు తాము ప్రభుత్వం వారికి, సైనికులకు కృతజ్ఞులమని రామవాదార్య అన్నారు

మొదట ప్రదర్శన విజయవంతంగా ముగిసింది ఒక్కొక్కరే వచ్చి బృందంలోని కళాకారులను అభినందించారు అందరికీ హృదయపూర్వకంగా నమస్కరించారు రామవాదార్య

వీక్షకులు ఒక్కొక్కరే వెళ్ళిపోతున్నారు ఒక సైనికుడు నాట్యబృందం దగ్గరగా నుంచున్నాడు ఐహుళ తమని వలకరించి అభినందించడానికి మోహమాటపడుతున్నారేమో ననుకున్నారు. రామవాదార్య

"నమస్కారమండీ! నా పేరు విజయకుమార్ ... తెలుగు వాడిని" అన్నాడా సైనికోద్యోగి రామవాదార్యదగ్గరగా వచ్చి

"ఆశీర్వాదం వాయినా! నువ్వుతెలుగువాడివయినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది," అన్నారు రామవాదార్య

"మీరు వదర్శించిన నృత్యములు నన్ను కదలించి వేసినవి యింకనుండి అద్భుతమయిన ప్రదర్శనలు చేయబోతుంటే ముందు ఎప్పుడూ చూడలేదు" అన్నాడు విజయకుమార్ కనుకొలకులో చిమ్మిన ఆనంద బాష్పాలను తుడుచుకుంటూ

మంజులతోపాటు మిగిలిన వారు కూడా ఆసక్తిగా చూశారు అతన్ని,

అయిదు అడుగుల పది అంగుళాల ఎత్తు, విశాలమైనఛాతీ ఎర్రని శరీరచాయ బలిష్ఠమయిన చేతులు, వెడల్పయిన నుదురు-సైనిక దుస్తులలో విజయకుమార్ గంభీరంగా నిండుగాఉన్నాడు వయస్సు ఇరవయ్యేళ్ళు నంవత్సరాలుంటలా

"...ముఖ్యంగా మీరు పెట్టుకున్న ఆదర్శం నాకు నచ్చింది కేవలం సైనికుల ఉల్లాసం కోసమే, శ్రమకు తీర్చియింత దూరం వచ్చారంటే మీ కార్యదీక్షకు అంధుడుగా వేనేంతో గర్విస్తున్నాను," అన్నాడు విజయ్

"సైనికుల్లో కూడా యింతటి హృదయస్పందనం గల వారుంటారా!" అనిఆశ్చర్యపోయింది మంజులాదేవి

"నీ అభిమానానికి నంతోషం నాయనా మీవంటి వీర జవానులకు ఆనందోత్సాహాలను కలిగించగలిగామంటే మేమునిజంగా ధన్యులమయినట్లే భావిస్తున్నాను కళా భారతికి యింత కంటె కావలసిందేముంది బాబూ!" అన్నారు నాట్యాచార్యులు, విన్నవాడయినా తమ ఉద్దేశ్యాలను నృత్యకళను మెచ్చుకున్నందుకు ఉప్పొంగిపోతూ

అన్నీ నర్దుకుని బసకు వెళ్ళిపోయే తొందరలో ఉన్నారు. బృందంలోని మిగతావారు

"నాకు కూడా డ్యూటీ ఉన్నది. వెళ్ళనండీ!...సాయంత్రం మళ్ళీ కలుస్తాను" అన్నాడు విజయకుమార్

"అలాగే నాయనా! తప్పకుండాకలుసుకుందాం" అన్నారు రామవాదార్య.

విజయ వెళ్ళిపోయాడు మధ్య మధ్య వెనక్కి తిరిగి చూస్తూ.

"శూరవాడు మణిపూస! కళాహృదయం కలవాడు," అని మురిసి పోయారు రామవాదార్య

"మనబృందంలో చేర్చుకుని నాట్యం నేర్పిద్దామా ఏమిటి!" అన్నది. కమలాబాయి నరదాగా.

"నేను నేర్పుతానతనికి బాంగ్రా డాన్సు...ఉషారుగాఉంటుంది "అన్నాడు సోమేశ్వర్

"ఏం! భామాకలాపానికి పనికిరాడనా మీ ఉద్దేశ్యం" అన్నాడు నటరాజు చమత్కారంగా

మంజుల ఆలవోకగా చిరునవ్వు నవ్వింది

"సాయంత్రం మళ్ళీవస్తానన్నాడుగా... అప్పుడు నిలదీసి అడిగితే నరి భామకలాపం యిషమో రాక్ ఎన్ రోల్ యిష్టమో!"కుమార్ అన్నాడు మృదంగం మీద ముక్తాయించ యుస్తూ.

"బాలు బాలు ఇక వదండి, అందరూ వెళ్ళిపోయారు యిక మనమే మిగిలామిక్కడ!" అని తొందర చేశాడు రమణ

అందరూ బసకు వెళ్ళి విశ్రమించారు

సాయం సమయింది సూర్యాస్తమయమయింది సంజకెంజాయలు నలుదిశలా నిమ్ముకంటున్నాయి తూర్పు దిశగా ఆకాశంలో చంద్రోదయ మవుతున్నది

కాని వళ్ళీ వస్తానన్న విజయ్‌కుమార్ రాలేదు

మంజుల మనసు అధీరమాదికగా ఉన్నది గురువుగారు లోపల పడుకున్నారు మిగిలినవారు ఆరుబయట కూచుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు వారి మాటలను వింటూ దూరంగా బూరుగచెట్టుకింద రాయిమీద కూచున్నది

ఆమె మనసంతినిండిన మిగతవాళ్ళు నడుచుకుంటూ ఉంటారు. తమతో కలిసి ఎప్పుడోగాని మాటలోకిదిగదు. ఆమె వ్యక్తిత్వే అంత ఒంటరితనం ఆమెకు యిష్టం

అయినా ఆ ఒంటరితనాన్ని, ఆమె సహించలేదు! ఎవరో ఒకరు తనతో మాట్లాడాలి తనని పలకరించాలి అనుకుంటుంది. ధైర్యం చెప్పాలి కాని...అది అనంభవం!! తను దిక్కులేనిది అనాథ తను ఎవరికి అవసరంలేదు తన నృత్యం మాత్రం అందరికీ కావాలి!

భారంగా విశ్వసించింది మంజుల ఆకాశం నిర్మలంగా ఉంది ఆమె కూర్చున్న చెట్టుకు కొంచెం దూరాన అవతల అంతాలోయ

కూర్చున్నచోటు నుండి లేచి లోయ

(మిగతా రేవ పేజీలో)

'హారతి'

సాంబశివానందలహరి

సోతుకూచి సాంబశివరావు

ఆలయమందు కాంతులను ఆలయమందలి విగ్రహంబులో
నీలి మదాగముల్. మనసు నిశ్చల భావసమూహ జీవనం
శీలతలందు, సాగరము నిర్దమనర్చు తరంగ రంగముల్,
పాలమునందు, తన్పడును పావన నిర్మల తవ్యశోభతే

* * *

ఆమెను చూచినన్ పటియు ఆమెలో అందముచూచి చేరినన్,
కామము కల్గినన్, కరము గాలము అప్పివిషాద రీతియే
నీమల చుట్టినన్, సిగను చిన్నని నన్నని పూలజానవల్
ఏమరు చేసినన్, నిజము ఏమియుగావు మనోజ్ఞ భావముల్

* * *

కాతలు చెప్పినారు మన తాపతు తీతుపురూయునెంచు. యీ
సేతులమాని మాతులకు చేతులు కట్టనిచేసి, ఎచెటో
కాతముకట్టి మన్గదలు సాకుచు పొమ్మనలేద అయ్యయో,
కాతమువలె అందరికీ కూతలు మామదులోన చూడరే.

* * *

ఆయన రాజకీయకుడు ఆయమ చిందులాడు, ఏ
కాయనమైన యిద్దరును హాయిగతీరుగ ఆరగించరే,
ఆయన దస్సిపోవ మరి ఆయమ పామువాడి చూడరే
కాయని యిద్దరున్ ఏహిని అచ్చుతెనుంగుల మచ్చుతన్కలే

* * *

ఏల్చినదాని మావినిని, ఏల్కలకవ్వెడి లోక బంధువున్
కాల్చినబాదిశాన్నవిని కాలము నీతులనడ్డు వారినిన్
బాల్చగశయ్య కడలిన, వంగని బాలని పేద బాలమున్
కూల్చగలేని శత్రువును కోరకు, దూరకు పోకుమాదరిన్.

* * *

దబ్బుకు లోటులేదిల. దాబులకంతములేదు, చూడగా
గబ్బిలజాతి మానవులు గంపెడు, నీకి నిజాయతీలనే
దుబ్బులగడ్డిలో వినరుమూర్ ప్రవరంకరాలు ఎన్నో, ఏ
సబ్బులువాడినా, కిలము సోపగు మార్గములేదు నమ్మడీ!

* * *

గారముచేయదే శిశువు కారముకోరని అంధుడేడీ! శృం
గారములేని కావ్యముల గాంచగలేము రసాల సౌలముమ్,
అరము మాయుగాడిదల కాపలునేర్చగ బలిమేలా ఏ
కారపలంబు జీవితము కాటము సత్యమవంగ జెప్పినో

* * *

ఆమెట నాదు/పేయని వరాలను పేరిటపిల్చుచుందురా
కామట నన్నుపీడదడ, పాటలు పాడుచు వీధిలోన నా
సేమముగోరి గెంతునట, సిగ్గునులేదట ఉన్ని లడుకా
ల్కొమలి ఎక్కుతుంటు నిజమామయెనాయది ఎందరేడ్చినన్,

* * *

ఆయన మంచివాడు, మరియాదలుచేయును, నవ్వు పువ్వుతో
తీయగ పల్కుఎంచు. సరిచేయుగు నెంతునకుంటు దుఃఖమున్,
ఏయవిశోధినా వెనుక వేయద, దానముచేయు. కాని ఆ
సాయమమాయమౌ నెదురు సారనసన్నతిని చూడకున్నచో,

* * *

అతడు చక్కగా కవితల్లగలండు, విలాస గీతలో
నీతనుపోయి, నృత్యములచెందును తాండవరూపు రాగనం
గీతములోనలోకముకు గెల్చును. మంచి కళాభిమాని, ఆ
ఉతను మార్చువచ్చే దిగదీత దిగంబరసామి అయ్యెనే

* * *

రాతిరి వేళలందు సమరాంగణ జీవనమందు. నీటిలో
తుతల మధ్యమందు, నునులేత దళాలవిశానమందు, కో
పాతప తీవ్రవేదిమిని, భావనమీకృతిసాధనందు. జా
మాతతవంబునందు, పరమాశయతాగత సంచరించుడీ,

* * *

జానను నాని, దీరతనువంతనునుటి, శరీరసౌష్ఠవం
జానవహానమున్ మెరియు, జాన సుఖంబుదలంచి పచ్చి, నం
జానముకోరి. దేహమున దాహముపోకడలెన్నో చూపినీ
మానసమున్ హరింపతరమామగరాయడు! దూరముందుగా.

* * *

కొలనినికాలమందు కవిరాజులు కోట్లలు, పూర్వమందు కా
రాజులు లెక్కలేరు. నటరాజులవేలులు తెరుపోయు త
టాకులు వేలునోని! యిక జాజులు దుల్పకనెంటు పొదడుకో
గాజులు మోజులన్ నలుపుకాంతలలోలేదు కావు మీశ్వరా,

(రంగనలఅలంకరణ విద్యార్థుల"వంట గదిలాంటుంది ఒకవైపుకేబుల్ పైపుసళాల అందంగా అమర్చబడి ఉంటాయ్ మరోవైపు వంట సామానులు చిందరవందరగా పడిఉంటాయ్ టేబుల్‌కు కొద్దిదూరంలో ఓ కర్చీ-దానిబట్టి ఎవరు దదివి పరవేసినట్లుగా విప్పిఉంటుంది తెర ఎత్తగానే వేణు ఏదో ఉత్తరం చదువుకొంటుంటాడు)

వేణు (ఉత్తరం అనందంతో చదువుతూ "జానమ్మా! నాకు తెలుసు! నాకు తెలుసు! నువ్వెలాగేలోరాసావు!

నీ మనస్సు నవనీతం!

విశ్వం. (మధ్యలో, ఎవేశంచి)ఏమిట్రా నవనీతం అంటున్నావు? ఎవరా నవనీతం? ఏమాకథ!

వేణు (శూన్యంలోకిచూస్తూ-గర్వంగా) నా చెల్లిరా! నా చెల్లి! దీని మనస్సు నవనీతం! దాని భావాలు ఎంత పిల్లలవెనవో... దాని ఆశయాలు ఎంత పవిత్రమైనవో...దాని గుండెలో జాలి కరుణ ఎన్నెన్ని పొళ్ళలో ఉన్నవో నీకెం తెలుసు!

విశ్వం: (ఆశ్చర్యంగా) ఔను నాకేం తెలుసు!

వేణు (విశ్వం మాటను వినివినుచుకుంటూ) "ఔను అది నా చెల్లి! అందుకే దానికంత విశాలహృదయం... (ఏదోఅనబోతుంటాడు)

విశ్వం; (స్వగతంగా) చెల్లెల్ విశాల హృదయం! (నెత్తి గీకుతూ, ప్రకాశంగా) ఏమిట్రా ఈ బాష! ఏదైనా నాటకంలోని డైలాగులా! నాటకం పేరేమిటి? దదివి ఎంతో ఆనందించిందట! ఎందుకో తెలుసా విశ్వం!

విశ్వం: ఎందుకూ!

వేణు (గంభీరంగా మారిపోయి) నాటకం కాదు విశ్వం నాటకం కాదు నాకు నిజంగా చెల్లి ఉంది

విశ్వం (కాస్సేపు నిశ్చష్టుడై) ఏమిటి! నీకూ ఓ చెల్లెలుందా! (తన్నరిలి, కాదగా మరినాకు ఇన్నాళ్ళనుంచి ఒక్కమాటైనా చెప్పలేదేం వేణు! నాతో చెబితే నమాదపడుకున్నాటా!

వేణు (బాధగా) చెప్పలేదు విశ్వం! చెప్పలేదు కానీ ఇప్పుడు చెప్పాలనిపిస్తుంది (టేబిలోని కాగితం ముడిచిపెట్టుకుటేబుల్‌లో పెట్టుకొంటాడు) దాని మంచితనాన్ని నేనొక్కన్నే భరించలేనేమో నన్నిస్తుంది విశ్వం

విశ్వం: (దీర్ఘంగా నిటూరుస్తూ) దేవ్వ వేణూ! దేవ్వ! ఆ అదృష్టవంతురాల్ని

యస్. రాంబాబు

గూర్చి నన్ను కూడా తెలుసుకో నివ్వు (ఆతన్ని సమీపించి ఇంతకీ నీ చెల్లి పేరేంటి? ఎలా ఉంటుంది? చదువుతుంది ఎక్కడుంటుంది? మీ ఊళ్ళోనా? చెప్పరా చెప్పు

వేణు: (పళ్ళి శూన్యంలోకి చూస్తూ) విశాలమైన తన కండను విచిత్రంగా (తప్పుతూ-లేదీ పిల్లలా గంతులేస్తూ-తన మధుర స్వరంతో తమ్ముని గీతాలను ఆలపిస్తూ నేడు అది మా యింట్లోనే కళకళలాడుతుంది విశ్వం! దాని నవ్వులే మా యింటికి తోరణాల ఆకులు దాని మాటలే మా ఇంటిలోని పూదోటలు

విశ్వం: (కంఠింత జేసుకొని వింటుంటాడు)

వేణు (శూన్యంలోకి చూస్తూనే) "అది నవ్వితే నాలో ఎక్కడో గుండెలో అడుగున గూడుకట్టుకున్న అనురాగం మంచు ముద్దలా కరిగి-కరిగి నాలో ఇది అని చెప్పలేని ఒక అనుభూతిని విసాదినుంటుంది విశ్వం! అది "అన్నయ్యా"అంటూ ఆప్యాయంగా పిలుస్తుంటే-ఇన్న ఇన్నాళ్ల మమతలన్నీ దగదగలుతు నాకి ఇన్నాళ్లలో ప్రసాదించేదేమో నన్నిస్తుంటుంది విశ్వం! (చిన్నగా ఆశ్చర్యదిస్తున్నట్లుగా) అది మా చెల్లెకాదు మా ఇంటికి దేవత...దేవత!!

విశ్వం: (ముగుదెపోలు నోరు తెలుచుకొని వింటుంటాడు)

వేణు: దీని పాక్కు ఏమ్మపాక్కు

విశ్వం: అందుకే దాన్ని అడగవిదే అన్నాగారు ఏ పని చేయరు. ఇంతెందుకు? పరీక్షల తర్వాత అది నాకంద నోమారు పరీక్షించి "నీకు క్లాసు తప్పకుండావస్తుంది అన్నయ్యా" అంది చూడాలా అది అనట్లుగానే నాకు క్లాసు వచ్చింది

విశ్వం: (ఆనందంగా) ఔను అది ఆమె దీవన ఇలమే కావచ్చు! లేకపోతే నీకంటె బాగా చదివే మనోరంజన్‌కు కాకు రాకపోవటమేమిటి

వేణు: నిజం చెప్పావు! కాని అ మాట ఆమెతో అంటే అదిఒప్పుకోలేదు. "నువ్వు కష్టపడి చదివావు క్లాసు తెచ్చుకున్నావు! ఇందులో నా గొప్పతనమేమిటి! అన్నయ్యా" అంటూనవ్వింది

విశ్వం: ఆ మాటను నువ్వు ఒప్పుకున్నావా?

వేణు: అందుకే "సరే నీ మాటే ఒప్పుకుంటాను మరినాకు బహుమతి ఏమిస్తావు అన్నయ్య" అంటూ గోముగా అడిగింది. నువ్వు చెప్పు విశ్వం! దానికే బహుమతి యివ్వాలంటావ్!

విశ్వం: (ఆలోచిస్తుంటాడు)

వేణు: ఒక బంగారు పెన్ను నివ్వమంటావా! ఏనుగుదంతంతో చేసిన అందమైన పతకం అంట నివ్వమంటావా! లేక తనువిందు చేసే ప్రకృతి సాన్నిధ్యంలో కరుణ రసాన్వంతా కంఠంలో చిలికినూ ఒడిలో వీణను పెట్టుకొని నన్నగామీటుతూ మరొక చేతితో అక్షయమిచ్చే సరస్వతీదేవి విగ్రహాన్ని ఆమెకు యివ్వమంటావా! లేక పద్మ పుష్పంలో పుటి దేదీప్యమానంగా వెలిగిపోతూ తన రెండు చేతులతో ధనాన్ని గుప్పిస్తున్న ధనలక్ష్మి విగ్రహాన్ని ఆమె కివ్వమంటావా! చెప్పు వేణు! చెప్పు (తుణాన్ని తట్టుతూ)ఆమెకు ఏది యివ్వాలంటావ్!

విశ్వం: (ఆలోచిస్తూ మాట్లాడాడు

వేణు: (మళ్ళీ శూన్యంలోని చూస్తూ) నాకు తెలుసు విశ్వం! నాకు తెలుసు. నువ్వుకూడా చెప్పలేవని! అందుకే ఇక ఆలోచనలతో గడపకుండా ఆ విషయం ఆమెనే అడిగాను. "నీకే బహుమతి ఇవ్వాలో ఈ అన్నయ్య తలుసుకోలేక పోతున్నాడమ్మా! నీ బహుమతి నువ్వే చెప్పాలమ్మా" అంటూ రాసాను

విశ్వం: (ఆతృంగా) రాసావా! ఆమె ఏమంది!

వేణు: ఏమంటుంది! జాతిత్తరమంటా

పోటోలకు లడకొంటానురా! కొంటాను! కానీ...

విశ్వం: (బాధను దిగమింగుతూ) ఆవేశపడకు! వేణూ! ఆవేశపడకు! ఆసలు సంగతి విను! నాచెలిపోటోఒక్కటికూడా నా దగ్గిరలేదు

వేణు: కరినంగా మౌనగించకు విశ్వం! నిజాన్ని చెప్పి నాకు బాధనైనా కలిగించు కానీ అబద్ధంచెప్పి నన్ను మోసంచేయకు.

విశ్వం: (దుఃఖంతో) అసలు నివయం చెబుతాను వేణూ! నిజం చెబుతాను (కండు తుడుచుకొని గంభీరంగా మారిపోయి) "నిజంగా నాచెలిపోటో నాదగ్గర ఒక్కటి కూడాలేదు. ఎందుకంటే ఆమెకు ఈలోకం ఈ సమాజం అక్కర్లేదు అమె ఈ వెలుగుకు దూరంగా ఆ చీకటికి (దూరంపెళ్ళు వెలుగుచూపుతూ) దగ్గరగా బతుకుతుంది.

వేణు. (అర్థంకాదు అంటే)

విశ్వం: (దోరున ఏడుస్తూ) అమె ... గ్రుడ్డిది!!

వేణు. (నిర్వికారంగా) గుడ్డిదా

(కొంతసేపు గంభీరమైన నిశ్శబ్దం ఏర్పడుతుంది. ఆ నిశ్శబ్దంలో విశ్వం ఏడుస్తూ కుర్చీలో కూర్చుంటాడు వేణు నిశ్చేష్టుడై నిలబడతాడు)

వేణు (తప్పరిల్లి నిశ్శబ్దాన్ని చీలుస్తూ) హా...హా...హా... పలాలన నవ్వుతాడు) (విశ్వం దగ్గరకువచ్చి) మెడియర్ విశ్వం! మైడియర్ స్వీట్ ఇన్నోసెంట్! రియలీ ఐ అమ్ ఎ లక్కీ పెల్లో! (విరగబడి నవ్వుతాడు)

విశ్వం: (భారంగా తలఎత్తి) పిచ్చి లేచిందా,

వేణు: నో లేదురా నాకేం పిచ్చిలేదు కానీ...కానీ నీకే పిచ్చిపట్టింది

విశ్వం: (మాట్లాడదు)మళ్ళీ తలవంచుకొంటాడు

వేణు (చూపుడువేలును చూపినూ) విశ్వం! నువ్వు పిచ్చివాడివి కావని నీవు విజ్ఞానివని ఎలా అనుకోను చెప్పు! నీచెల్లి గుడ్డిదైనంత మాత్రాన ఆ మెకు ఈ ప్రపంచం అక్కర్లేదని ఆమెకు ఈ వెలుగు అక్కర్లేదని భావించే నీవు ఉమనిషివా! ఆమెకూ మనస్సుంటుందని ఆమెకూ కోరికలుంటాయని నీవు తెలుసుకోలేదా!

విశ్వం: (లేచి తలుసుకున్నావు వేణు నా చెల్లితలలో మల్లెపూలుండాలవి నా చెల్లి జీవితంలో వసంతాలు పూయాలవి ఎన్నెన్నో కలలుగన్నాను నీ చెల్లెలా నా చెల్లి జీవితం సాగిపోవాలని ఆలమడం దాను కానీ ఆ దేవుడే దానికన్నాయం చేసాడు దీన్ని గుడిదానిలా వృద్ధిలోకి వన్ను మరణాన్నులా చేసాడు.

వేణు (విస్తృతంగానవ్వి) హా! దేవుడు! నీకు చెవగాక ఆదేవుణ్ణి తిడ్తున్నావ్. నీవు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేసావు

విశ్వం: ఆ

వేణు: ఆమెకు పెండ్లి ప్రయత్నాలు చేసావూ!

విశ్వం: పెండ్లి! (విషాదంగా నవ్వుతాడు) గుడ్డిదాన్ని ఎవరు చేసుకొంటారు వేణు!

వేణు (కోపంతో) అదే వద్దంటున్నాను. ఆమె గుడ్డిదైనంత మాత్రాన ఆమె యువతి కాదా! ఆమెకు ప్రేమించే మనసులేదా,

విశ్వం: వేణు! నీకు అర్థంకాదు. అనుభవం తక్కువ ఈ లోకం అంతకూరం ఆలోచించదు

వేణు: ఎందుకాలోచించదూ! చేసు

(మిగతా 6 వ పేజీలో)

● పాప వర్ణానికి పోషణ నిచ్చే ఒక క్రొత్త చర్మ తైలం—చర్మాన్ని ఆరోగ్యంతో ప్రకాశింప జేస్తుంది ● చర్మంలోకి వేలికగా ఇంకిపోతుంది ● చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది ● మనోహరమైన పరిమళం ● పసిపాపలకు, పిల్లలకు ఉభయులకూ ఉపయోగకరమైనది.

పసి పాపల చర్మ సౌందర్య వృద్ధికి సరిక్రొత్త ఆయుర్వేద సాధనం

సాండు ఎలిగెన్స్ స్కిన్ ఆయిల్

S.T. సాండు బ్రదర్స్ చెంబూర్ ప్రై. లి., చెంబూర్, బాంబే-71.

కాల్పులా!

వెంటనే, వేయండి బర్నాల్

చల్లని, చమ్మని మందు

చల్లని చమ్మని బర్నాల్ కాల్పులు, కోతలు, పగుళ్ళకు, తడుపులకు మరియు గాయాలకు సర్వ ప్రయోజనకారియైన మందు. బర్నాల్ త్వరగా నయంచేసి, మాన్పే క్రియలను వేగవంతంగా చేయగలదు. బర్నాల్ మంట పెట్టదు. అది చల్లగా, చమ్మగా ఉంటుంది...పగిలిన చర్మాన్ని సరిచేయటంలో ప్రత్యేకత కోడ్చుతుంది.

బర్నాల్ 40 సంవత్సరాలకు పైగా అనంతకాల గృహాలలో విశ్వసనీయమైన వైద్యాలు.

బర్నాల్ హ్యూమన్ ట్రగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

ఈవారం గ్రహబలం

21-3-1971 నుండి 27-3-1971 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి, ఎం ఏ., మానేజింగ్ డైరెక్టర్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ (రిజిస్టర్డు), చిక్కడపల్లి మెయిన్‌రోడ్, హైదరాబాద్-20

మేషం

(అశ్వని భరణి కృతిక 1)

ఈ వారంలోన ఎక్కువ భాగం మీకు అనుకూలమైన వాతావరణాన్నే ఏర్పాటు చేయగల్గుతుందని చెప్పవచ్చు. ఈవారంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే గాలుతాయి. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. మీ ఆరోగ్యం మాత్రం సంతృప్తి కరంగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయ గలదిగానే ఉంటుంది. మీ బంధు మిత్రులూ మీ కుటుంబ సభ్యులు మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు. వారాంతంలో మాత్రం మీరు మీ పిల్లల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించవలసిన యు ఉంది. మీ ఆర్థిక స్థితి కూడా ఈ వారంలో గత వారంకంటె ఏ కొంతయినా మెరుగుగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని అది ఎక్కువ మొత్తాలలో ఉండనందువల్ల ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరీవారంలో ఏ కొంతయినా నిలువ చేసుకొనే వీలుండక పోవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాల అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలు స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు కొంతగా అనుకూలమైన ఫలితాలనీయలేక పోవచ్చు.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి మృగశిర 1,2)

మీ ఆర్థికస్థితినిగూర్చి మీరీ వారంలో ఏమాత్రమూ చింతించవలసిన పనిలేదు ఈ వారపు ప్రథమార్థంలో మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురుచూచిన డబ్బు సకాలంలో లభించకపోయినప్పటికీ మీ చేమీ కబ్బంది కలుగదు. ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభం సూచించబడుతూంది అందువల్ల మీరీ వారాంతానికి ఏ కొంతయినా తప్పక నిలువచేసుకొన గల్గుతారని చెప్పవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధించబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు లాభదాయకమే కాకల్గుతాయి మీ కుటుంబ వాతావరణం మీకీ వారంలో తప్పక ఆనందోత్సాహాలను అందజేయ గల్గుతుంది. ఈ వారపు ద్వితీయార్థంలో మీ గృహంలోగాని మీకు సన్నిహితులైన బంధుమిత్రుల గృహాలలోగాని ఏదైనా శుభకార్యాలు జరుగటమూ మీరు వాటిలో ఎంతో ఉత్సాహంతో పాలొని ఆనందించ టమూ సూచించబడుతున్నాయి మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ వయత్నించటం మంచిది ప్రథమార్థం మీకంతగా అనుకూలించక పోవచ్చు ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మాత్రం మీకు పూర్తిగా లభిస్తాయి అందువల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ఈ వారం గత వారం కంటె ఏ కొంతయినా మెరుగుగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా తప్పక విజయవంతం కాగల్గుతాయి కాని మీకు మీ ఆదాయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది వారాంతంలో యంత్ర పరికరాలవల్ల మీ శరీరానికి హాని కలుగకుండానూ మీ ఆరోగ్యంలో లోపం కలగకుండానూ జాగ్రత్త వహించటం అవసరం మీకుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈ వారపు ద్వితీయార్థంలో మీ గృహంలోగాని మీకు సన్నిహితులైన బంధుమిత్రుల గృహాలలోగాని ఏదైనా శుభకార్యాలు జరుగుతూ మీరు వాటిలో ఎంతో ఉత్సాహంతో పాలొని ఆనందించ టమూ సూచించబడుతున్నాయి మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ వయత్నించటం మంచిది ప్రథమార్థం మీకంతగా అనుకూలించక పోవచ్చు మీరీవారంలో మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది ప్రథమార్థంలో మీ ఆరోగ్యం విషయంలో తగుమాత్రంగా శ్రద్ధవహించ టంఅవసరం మీకుటుంబవాతావరణం ఈ వారంలో మీకు సామాన్యమైనతృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఈ వారపు ప్రథమార్థంలో మీరు ఇతరులకు అధికమైనమొత్తాలలో డబ్బు చెల్లించవలసియుండటమూ సరిపోని సమయంలో చేతిలోతగినంత డబ్బు లేక ఇబ్బంది పడటమూ తప్పనిసరి కావచ్చు మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధించగల్గుతారు కోర్టుకుసంబంధించిన విషయాలు, స్పష్టతలేవనూ ఈ వారంలో అంతగా ప్రయోజనకరం కాజాలవనే చెప్పాల్సి ఉంది.

తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1,2,3):-

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈవారపు ఆద్యంతాలలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బుఅందుతుంది వారపు మధ్యలో ఖర్చులు అధికంగా ఉన్నా మీరీవారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్ని నిలువచేసుకొన గల్గుతుందని చెప్పవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధించగల్గుతారు. కోర్టుకుసంబంధించిన విషయాలూ స్పష్టతలేవనూ ఈ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగల్గుతాయని చెప్పవచ్చు. ఈ వారపు ప్రథమార్థంలో మీ గృహంలోగాని మీకు సన్నిహితులైనబంధు మిత్రుల గృహంలోగాని ఏదైనా శుభకార్యాలు జరగటమూ మీరు వాటిలో ఎంతో ఉత్సాహంతో పాలొని ఆనందించటమూ సూచించబడుతున్నాయి మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగల్గుతాయని చెప్పవచ్చు. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది. మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది ఈ వారపు ద్వితీయార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గుటమూ సూచించబడుతున్నాయి మీ ఆరోగ్యస్థితి ఈవారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీరు ఇతరులకు అధికమైనమొత్తాలలో డబ్బు చెల్లించవలసిన అవసరం ఏర్పడవచ్చు కాని వారాంతంకి ఒకటి రెండు మాత్రం ఉండదు పై చెప్పు ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభం సూచించబడుతుండటంవల్ల మీకేమీ ఇబ్బందులు రాకుండా తొలగిపోతాయి మీవృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు అంతగా అనుకూలమైన ఫలితాలనీయలేక పోవచ్చు మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని ఈవారపు ద్వితీయార్థంలో నిర్వహించ వయత్నించటం మంచిది ప్రథమార్థంలో మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది మీ ఆరోగ్యస్థితి ఈ వారంలో మీకుసంతృప్తి నియగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈవారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుందికాని ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరీవారంలో ఆశించినంత ఎక్కువ మొత్తాన్ని నిలువచేసుకొనే వీలుండక పోవచ్చు మీవృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు అంతగా అనుకూలమైన ఫలితాలనీయలేక పోవచ్చు. మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ వయత్నించటం మంచిది ఈ సమయంలో మీ వయత్నాలు తప్పక విజయవంతం కాగల్గుతాయి ద్వితీయార్థంలో మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకుసంతృప్తి నియగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈవారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది కాని అది ఎక్కువ మొత్తాలలో ఉండనందువల్ల ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరీవారంలో ఏ కొంతయినా నిలువ చేసుకొనే వీలుండక పోవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాల అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు కొంతగా అనుకూలమైన ఫలితాలనీయలేక పోవచ్చు.

వృశ్చికం

(విశాఖ 4, అనురాధ జ్యేష్ఠ)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థంలోనే నిర్వహించ వయత్నించటం మంచిది ఈ సమయంలో మీ వయత్నాలు తప్పక విజయవంతం కాగల్గుతాయి ద్వితీయార్థంలో మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకుసంతృప్తి నియగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు ఈవారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది కాని ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటంవల్ల మీరీవారాంతానికి ఏ కొంత మొత్తాన్నయినా నిలువచేసుకొన గల్గుతారని చెప్పవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధించగల్గుతారు. కోర్టుకు సంబంధించిన విషయాలు స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు విజయాన్ని సాధించి పెట్టగల్గుతాయి ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభిస్తాయి అందువల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1)

మీ ఆర్థికస్థితిని గూర్చి మీరీ వారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు ఈ వారపు ప్రథమార్థంలో మీరు మీ చేతికి తప్పక అందుతుందని ఎదురు చూచిన డబ్బు సకాలంలో లభించకపోయినప్పటికీ మీకేమీ ఇబ్బందికలుగదు. ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభం సూచించబడుతోంది అందువల్ల మీరీ వారాంతానికి ఏ కొంత మొత్తాన్నయినా నిలువచేసుకొన గల్గుతారని చెప్పగల వీలున్నది మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధింపబడగల్గుతుంది కోర్టుకు సంబంధించిన విషయాలు స్పష్టతలేవనూ ఈవారంలో మీకు సామాన్యమైనతృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఈ వారపు ప్రథమార్థంలో మీరు ఇతరులకు అధికమైనమొత్తాలలో డబ్బు చెల్లించవలసియుండటమూ సరిపోని సమయంలో చేతిలోతగినంత డబ్బు లేక ఇబ్బంది పడటమూ తప్పనిసరి కావచ్చు మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది కోర్టుకుసంబంధించిన విషయాలు, స్పష్టతలేవనూ ఈ వారంలో అంతగా ప్రయోజనకరం కాజాలవనే చెప్పాల్సి ఉంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణ; ధనిష్ఠ 2)

ఈ వారం గడచిన వారంకంటె ఏ కొంతయినా ఎక్కువ అనుకూలతనేకలుగజేస్తుందని చెప్పగల వీలున్నది ఈ వారపు ప్రథమార్థంలో మీరు తల పెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం మీకు విజయాన్నే సాధించి పెట్టగల్గుతాయి ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు పూర్తిగా లభించటంవల్ల మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు మీ ఆర్థికస్థితి కూడా ఈ వారంలో గత వారంకంటె ఈ వారంలో కొంత అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది ద్వితీయార్థంలో ఖర్చులు ఎక్కువగా ఉన్నప్పటికీ మీరీ వారాంతానికి ఏ కొంత మొత్తాన్నయినా నిలువచేసుకొనే వీలుండక పోవచ్చు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలు స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు విజయాన్ని సాధించి పెట్టగల్గుతాయి. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది మీ బంధు మిత్రులూ మీ కుటుంబ సభ్యులు మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం పూర్వాభాద్ర 1 2, 3).-

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారపు ద్వితీయార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ, మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గుటము సూచించబడుతున్నాయి మీ ఆరోగ్యస్థితి ఈవారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీరు ఇతరులకు అధికమైనమొత్తాలలో డబ్బు చెల్లించవలసిన అవసరం ఏర్పడవచ్చు కాని వారాంతం కి ఒకటి రెండు మాత్రం ఉండదు పై చెప్పు ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభం సూచించబడుతుండటంవల్ల మీకేమీ ఇబ్బందులు రాకుండా తొలగిపోతాయి మీవృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు అంతగా అనుకూలమైన ఫలితాలనీయలేక పోవచ్చు. మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థంలోనే నిర్వహించ వయత్నించటం మంచిది ద్వితీయార్థం మీకంతగా అనుకూలించక పోవచ్చు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది మీ ఆరోగ్యం మాత్రం సంతృప్తికరంగానే ఉంటుంది

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర రేవతి)

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థంలోనే నిర్వహించ వయత్నించటం మంచిది ద్వితీయార్థం మీకంతగా అనుకూలించక పోవచ్చు మీరీవారంలో మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయ వలసియుండవచ్చు మీ ఆరోగ్యంమాత్రం సంతృప్తికరంగానే ఉంటుంది మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది ఈవారపు ప్రథమార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గుటమూ సూచించబడుతున్నాయి మీ ఆరోగ్యస్థితి ఈవారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీరు ఇతరులకు అధికమైనమొత్తాలలో డబ్బు చెల్లించవలసిన అవసరం ఏర్పడవచ్చు కాని వారాంతం కి ఒకటి రెండు మాత్రం ఉండదు పై చెప్పు ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభం సూచించబడుతుండటంవల్ల మీకేమీ ఇబ్బందులు రాకుండా తొలగిపోతాయి మీవృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పష్టతలేవనూ ఈ వారంలో మీకు అంతగా అనుకూలమైన ఫలితాలనీయలేక పోవచ్చు.

మీ ప్రశ్నకు జవాబు

1. ఆర్. బంగయ్య, హైదరాబాద్ మీ 4వ సంవత్సరంలో మీకు ఉన్నతదశ సూచించబడుతోంది
2. ఆర్ చంద్రమౌళి వరంగల్: మీరు సేల్స్‌మన్‌గా రాణించవచ్చు
3. ఎస్ శ్రీరామ్‌కుమార్ హైదరాబాద్ పరోపకారం లేని ఆలోచనలతో కాలం వృధాచేసుకొనకండి
4. వి అశోక్‌కుమార్ అసిఫాబాద్: మీ కోర్కె నెరవేరవచ్చు
5. వి.కె రావు భువనగిరి: ఇంటర్మీడియట్‌లో నెగ్గడంయా తక్కొదతానే మోనని అనుమానించి మీరు రేఖాగణితంలో పి హెచ్ డి చేయాలని కోరికగలగటం హాస్యాస్పదం అంతకాక ఇంతలోనే ప్రేమకలాపాలుకూడా ప్రారంభించారాయె ఇకదండయాత్రలకు లోపంఏముంటుంది?
6. సి హెచ్ సువర్చ: ఖనగామ: సందేహంఅక్కర లేదు తప్పకప్యాసు అవుతారు.
7. ఎ యాదగిరి మొగిలిగిడ్డ: పెళ్లికి పిలవటం ప్రధానం కాదు మీరావిల్లసువాసనలపెట్టగల్గుతారో సంసారంలో అభివృద్ధికి మీరెంత డబ్బు సంపాదించగల్గుతున్నారో అలోచించుకోండి
8. కె చంద్రశేఖర్, సికిందరాబాద్: చిన్నపనులే సాధించుకుంటే పెద్ద పనులు అసలేసాధ్యంకావు ఆత్మ విశ్వాసంతో కృషిచేసినపుడే ఏవైనా సాధించగలుతాం
9. వి జగన్మోహనరావు, హైదరాబాద్ జూన్‌లో దొరకవచ్చు.
10. ఎస్. నాగేందర్, హైదరాబాద్ ఒక సంవత్సరం వేచిఉండాలి
11. వై. పురుషోత్తమ్, అదిలాబాద్ ఆగస్టునాటికి పూర్తిగా నయంఅవుతుంది.

సవరణ

ఆంధ్రభూమి 1-3-1971 తేదీ 4వ పేజీ 1,2 కాలంలో ప్రచురితమైన సిద్దిపేట మున్సిపాలిటీ వారి టెండరు నోటీసు నెం 88/7/1970 గూర్చి. అదే నోటీసులో 6వ, పేరాలోని అర్హతలు గ్రేడింగ్‌లో మూడవ అంశంలోని మొత్తం మరియు 17-50 గానవరించుకొనగోర్తాము.

35 సం॥ అనుభవం
నీరు బీజము బుడ్డలు బీజకుళ్లు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
పశువులకు కె అండ్ కె ఆసుపత్రి
గౌరిగూడ సయ్యద్ ఉస్మాన్ పోలీస్ ఎదురుగా, రామ్‌మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

టెండరు ప్రకటన

కుత్బుమినవనులను (తయారిచెల్పవలెను) నరవరా చేయుటకు ఆమోదిత సంస్థల నుండి సీలుచేసిన టెండర్లు 29 3 71 తేదీలోగా ఈదిగువ నంతకము చేసిన వారికి అందజేయ వలసినదిగా కోరబడుచున్నది గెలుపొందిన టెండరుదారు నరవరా యొక్క ధరలో 2 1/2% ధరావతుగా చెల్లించవలెను. నరవరా 31 3.1971 తేదీలోగా పూర్తి చేయవలెను. కారణములు తెల్పకుండా ఎట్ల టెండరునుగానీ లేక అన్ని టెండర్లను గానీ తిరస్కరించు హక్కు ఈ దిగువ నంతకము చేసినవారికి ఉంటుంది

బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్
నిర్మల్

సెంట్రల్ పి. డబ్ల్యు. డి.
హైదరాబాదు-20

దిగువ పేర్కొనబడిన పనినిచేయుటకు యోగ్యులైన సెంట్రల్ పి.డబ్ల్యు.డి రాష్ట్ర పి.డబ్ల్యు.డి. ఎం.ఇ.ఎస్., రైల్వేల అర్హతగల కంట్రాక్టర్లనుండి సీలుచేసిన ఐటమ్ రేటు టెండరును 2-4-1971 తేదీ మధ్యాహ్నం 3 గం. లోగా తమకు అందజేయుటకు భారతరాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. 2 సెంట్రల్ పి డబ్ల్యు. డి, నెం. 1-10-17 అశోకనగర్ హైదరాబాద్-20 వారు తీసుకొనగోరుచున్నారు

పని వివరము: ఎస్.ఏ; బేగంపేట-ఎస్ హెచ్. వద్ద కొత్త టెర్మినల్ భవనమును నిర్మించుట-వారీనీటి సరఫరా ఏర్పాటు చేయుట-గ్యాస్ పిటిమెయిన్.

అంచనావారు: రూ. 1 61,886/-
ధరావతు: రూ. 4 040/-

టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3.30 గం. తెరుస్తారు. ధరావతును సేల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి పొందిన రశీదునులేక రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా బెగ్యారంటీ పొందిన బతకు షెడ్యూల్డు బ్యాంకుయొక్క డిపాజిట్ ఎట్ కాల్ రసీదునుగానీ టెండరుతో జతపరిచి పంపవలెను.

నియమనిబంధనలతోపాటు టెండరు ఫారములను రూ. 10/- (తిరిగి చెల్లించబడును) చెల్లించి 31-3-1971 తేదీవరకు పనిచేయు రోజులలో సా 5 గం. వరకు మా కార్యాలయములో పొందవచ్చును

పైన తెల్పినవిధంగా ధరావతు చెల్లించని కంట్రాక్టర్ల టెండర్లు తిరస్కరించబడును

సం॥ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. 2
సెంట్రల్ పి డబ్ల్యు. డి; హైదరాబాదు-20

పోయినయౌవనము సమకూర్చుకొనండి

పురుష వ్యాధులకు, బలము ఉత్సాహము యౌవనము పొందుటకు

స్త్రీల వ్యాధులకు, బహిష్టు సంబంధమైన శూలతో సంవత్సరములు కొలది మాతృత్వము దరించక అంటువ్యాధులే కాక గర్భస్థ వ్యాధులకు చికిత్సచేయబడును కావున మీరు వివరాలు కొరకుగాను స్వయంగా ద్వారా ఎస్ బి చౌధరి (గవర్నమెంటు రిజిస్టర్డు) గారిని ఉదయం గం 9 నుండి మ॥ 1-00 పా॥ 4-00 నుండి 8-00 గంటలవరకు సంప్రదించండి గమనిక:- ఆదివారంకూడా తెరచియుండును

రాయల్ డిస్పెన్సరీ
నవరంగ్ టాకీస్ ఎదుట చాంబాగ్ రోడ్ హైదరాబాద్.

సెంట్రల్ పి.డబ్ల్యు.డి, హైదరాబాదు-20
టెండరు నోటీసు

దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకు టెండర్లు అందజేయవలసిన ఆఖరు తేదీలు అయా పనులకు ఎదురుగా చూపబడిన విధముగా పొడిగించబడినవి

క్రమ సంఖ్య	పని వివరము	టెండరు యొక్క మొత్తం	ధరావతు	టెండరు ధర	పొడిగించిన తేదీ
1	ఎస్ హెచ్ బేగంపేట సి ఏ. వద్దగల కొత్త టర్మినల్ భవనమునకు ఆప్రాన్ మరియు టాక్సీ ట్రాక్ నిర్మించుట — ఫ్లడ్ లైట్ కొరకు 80' ఆరుగుల ఎత్తు గల స్టీల్ టవర్లు ఏర్పాటు చేయుట	రూ. 77 296/-	రూ. 1 922/-	రూ. 5/-	2-4-71
2.	ఎస్.హెచ్ బేగంపేట, సి ఏ వద్ద కొత్త టర్మినల్ భవనం నిర్మించుట — సిలేజ్ డిస్పోజల్ ఏర్పాటు చేయుట	89,077/-	977/-	5/-	2-4-71

టెండర్లు మధ్యాహ్నం 3 గం వరకు స్వీకరించబడి 3-30 గం తరువాత తెరువబడును. టెండర్ల విక్రయమునకు ఆఖరు తేదీ 31-3-1971 మిగతా షరతులలో మార్పులేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. 2
సెంట్రల్ పి.డబ్ల్యు.డి హైదరాబాదు-20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము : ప్రజాపనుల శాఖ
ఇరిగేషన్ సర్కిల్, నిజామాబాదు

టెండరు నోటీసు నెం॥ 81/70-71 (ప్రథమ పిలుపు)

దిగువ పేర్కొనబడిన పనులను చేయుటకు తగిన అనుభవంగల రిజిష్టర్డు కంట్రాక్టర్లు నిర్దేశింపబడిన ఫారములో సీలుచేసిన టెండర్లను 15-4-71 తేదీ మధ్యాహ్నం 3 గంలోగా సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యుడి, ఇరిగేషన్ సర్కిల్, నిజామాబాదువారికి అందజేయవలసినదిగా కోరబడుచున్నది. టెండర్లను అదేరోజు మ. 3-30 గం. హాజరగు టెండరుదార్ల సమక్షంలో తెరుస్తారు.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం రూ. లక్షలలో	ధరావతు రూ.	పని పూర్తిచేయు వ్యవధి	సేల్స్ టాక్సుతోపాటు టెండరు డాక్యుమెంట్ల ధర రూ	టెండరు డాక్యుమెంట్లను విక్రయించు తేదీలు
1.	మెదక్ జిల్లా అందోల్ తాలూకా, మల్కాపూరు గ్రామం వద్ద పెద్దచెరువుకు ఇ.ఆర్.చేయుట	2.24	5 600/-	31-3-72 వరకు	15-50	14-4-71 వరకు
2	మెదక్ జిల్లా, అందోల్ తాలూకా, శంకరంపేట గ్రామం వద్ద పెద్దచెరువుకు ఇ.ఆర్ చేయుట	1.75	4 375/-	31-3-72 వరకు	15-50	14-4 71 వరకు
3	మెదక్ జిల్లా అందోల్ తాలూకా తిరుమలాపూర్ గ్రామం వద్దచెర చెరువుకు ఇ ఆర్ చేయుట	9.50	23 750/-	31-3-72 వరకు	15.50	14-4-71 వరకు
4	మెదక్ జిల్లా అందోల్ తాలూకా తాళ్లకోడే గ్రామంవద్ద పెద్దచెరువుకు ఇ ఆర్ చేయుట	4.50	11,250/-	31-3-72 వరకు	15.50	14-4-71 వరకు
5.	మెదక్ జిల్లా, అందోల్ తాలూకా, బుద్ధారం గ్రామంవద్ద పెద్దచెరువుకు ఇ ఆర్ చేయుట	5.50	13 750/-	31-3-72 వరకు	15.50	14-4-71 వరకు

1 ప్లాన్లు మరియు స్పెసిఫికేషన్లతోపాటు టెండరు డాక్యుమెంట్లను పైన తెల్పిన తేదీలలో పనిచేయు ఏరోజుయైనను సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. ఇరిగేషన్ సర్కిల్ నిజామాబాదు వారి కార్యాలయం నుండి పొందవచ్చును
2 టెండరును సమర్పించుటలో కంట్రాక్టరు విఫలుడైనను లేదా డిపార్టుమెంటువారు తేదీలు మార్చినను టెండరుషెడ్యూలు ధర తిరిగి చెల్లించబడదు.
3 టెండరు షెడ్యూలుధరను బ్యాంకు డ్రాఫ్టుద్వారా గానీ లేదా దిగువనియబడిన హెడ్ ఆఫ్ అకౌంటుకు సేల్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఐ బి డివిజన్, మెదక్‌గారి పేరిటగానీ చెల్లించవలెను. "U Remittances, III other remit tances items adjustable by P.W.D."
4 ధరావతుడబ్బును బ్యాంకుడ్రాఫ్టుద్వారాగానీ లేదా దిగువనియబడిన హెడ్ ఆఫ్ అకౌంటుకు సేల్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ బి డివిజన్, మెదక్‌గారిపేరిటగానీ చెల్లించవలెను "T.Deposits and advance Part II Deposits not bearing interest—Revenue Deposits".

(ఎ విఠల్‌రావు)
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి
ఇరిగేషన్ సర్కిల్, నిజామాబాదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం: ప్రజాపనుల శాఖ
ఇరిగేషన్ సర్కిల్ నిజామాబాదు.

టెండరు నోటీసు నెం: 79/70-71

దిగువ పేర్కొనబడిన పనులను చేయుటకు తగిన అనుభవంగల రిజిష్టర్డు కంట్రాక్టరు సరిశీలించబడిన ఫారములో సీలు చేసిన టెండర్లను 21-4-1971 తేదీ మధ్యాహ్నం 3 గంలోగా సూపరింటెండింగ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి, ఇరిగేషన్ సర్కిల్ నిజామాబాదు వారికి అందజేయవలసినదిగా కోరబడుచున్నది టెండర్లను అదేరోజు మ 3-30 గం (లా కా) హాజరగు టెండరుదార్ల సమక్షంలో తెరుస్తారు

| క్రమ సంఖ్య | పని వివరము | కంట్రాక్టు మొత్తం రూ. | ధరావతు | పని పూర్తి చేయుటకు వ్యవధి | సేల్స్ టాక్సుతో పాటు టెండరు డాక్యుమెంట్ల

మణిపూస

(శివ పిజీ తరువాయి)

అంచు నె మెల్లగా నడక సాగించింది "అహుతమయిన లోయలాగే ఉన్నది తన జీవితం" గాలికి లాలిన చెట్ల ఆకులు ఆమె పాదాలకింద గలగల మంటున్నాయి వరాకుగా నడుస్తున్న మంజుల హఠాత్తుగా ఆగిపోయింది

దూరాన ఒక గళం సన్నగా పాడుతున్న శ్లోకం వినపడుతున్నది

ఆంగికభువనం యస్య
వాచికం సర్వ వాఙ్మయిం
ఆహార్యం చంద్ర తారాది
తన్మస్మాన్పాతు శివం.

ఎ త తీయని కంఠం మంజుల అడుగులు ముందుకే సాగినయి

పక్షి అలపిస్తున్నది మధుర మయిన కంఠం.

"ఈ నల్లనిరాలలో ఏ గుండెలుదాగినో ఈ బండలమాటున..."

ఆతర్వాత మాటలు మంజులకు వినిపించలేదు రాగాలాపన తప్ప విషాదం మూటిస్తున్నదని పాటవరున

ఎవరో గుండెలు కరిగిపోయేలా ఆలాపిస్తున్నారు ఈ నిర్జన ప్రదేశంలో, ఆయ ప్రాంతంలో ఆమెను ముందుకు లాగుకు పోతున్నదా కంఠం

"ఎవరక్కడ:" అన్నగర్జనకు ఉలిక్కి పడింది మంజుల.

"మాట్లాడరేం: ఎవరంటే " అని ఒక ఆకారం ఎత్తయిన బండరాయిమీద నుంచి కిందకు దూకి మంజుల తోవకు అడ్డుగా నిలిచింది.

"నేను...నేను ... నాట్య ... నర్త" మంజుల భయంతో బిగుసుకుపోయింది

ఓ: మీరా... భయపడకండి నేను విజయకుమార్‌ను...యిక్కడ సైన్యంలో అపీసరు హోదాలో ఉన్నాను...పీకటిలో ఒంటరిగా యిలా వచ్చారేం: మీకు భయం లేదా:"

"అ యి తే వెళ్ళిపోతున్నాను" అని తడబడుతూ వెనక్కు తిరిగి నడకసాగించింది మంజుల

"మీకు కష్టం కలిగిస్తే క్షమించండి"

ఆమె ముందు, వెనుక విజయ్ నడుస్తున్నారు

"ఒకరిని క్షమించేటంత అర్హత నాకు లేదు."

"మిమ్మల్ని మీరే కించపరుచుకోవటం న్యాయం కాదు"

"నన్నే మీరు క్షమించండి.. మీ ఏకాంతానికి భంగం కలిగించినందుకు, మీ గానానికి అంతరాయం కలిగించినందుకు."

"అయితే నా పాట మీకు విన్నా లన్న మాట:"

"ఏం వినకూడదా:"

"అబ్బే అలాంటిదేమీ లేదు "

"మీకు నాట్యశాస్త్రం కూడా తెలుసు నట్లే ఉంది "

"ఏదో మిడిమిడి జ్ఞానం...మీ వంటి కళాకారుల పరిశీలనంవల్ల అబ్బిన సుగుణం."

"మీది బాలా గొప్ప మనస్సు "

"మహస్తుతి అంత మంచిది కాదు."

"మీ భార్య అదృష్టవంతురాలు "

"నా వివరాలేమీ తెలియవు మీకు " మంజుల ఆగి వెనక్కు తిరిగింది విజయ్ ఆమె పక్కగా వచ్చాడు

"అంటే: మీరు అవివాహితులా:"

"అలాగే అనుకోండి."

కొంతసేపు యిరువురూ మౌనంగా నడిచారు.

"మీలో ఏదో చెప్పరాని ఆకర్షణ ఉన్నది మంజులా దేవిగారూ: నిర్మొహమాటంగా మాట్లాడినందుకు క్షమించండి " అన్నాడు విజయ్

మంజుల మనసు గాలిలో తేలిపోతున్నట్లుగా ఉన్నది

"అంటే ఏమిటో:" అన్నది కొంచెం గా

"మీ జీవితంలో ఎవరినయినా ప్రేమించారా:"

"లేదు : మా గురువుగారిని ప్రాణప్రదంగా ప్రేమించాను."

"మీ రింత పెంకి వారనుకోలేదు నేను "

మంజుల హాయిగా నవ్వింది గుండెలలో నుంచి ఎంతో బరువు తీసివేసినటని పించింది ఆమెకు ఎదాయి మగవాడితో ఒంటరిగా మాట్లాడుతున్నానన్న భావమే ఆమెకు కలగలేదు ఒక ఆత్మీయునితో మాటాడుతున్నట్లుగా ఉన్నది

అలా నడుస్తూ వారి జంట దాటవచ్చేశారు

"రేపు వెళ్ళిపోతారంటే నా కెంతో బాధగా ఉన్నది ఆత్మీయులకు దూరం అవుతున్నట్లుగా ఉన్నది." అన్నాడు విజయ్

"మా బృందం యిక్కడే ఇండిపోయేటట్లు చేయండి వీలుంటే:"

వీలుంటే యిక్కడే ఇండిపోతారన్న మాట:"

"పాపం, అశ:" గడ్డి యింత చిన్న పిల్లలు పూలకుండ తానినుకోలేదు మంజుల

ఎవరు వీరిద్దరిలోనే ప్రేమ అంటే యిదేనను కుంటాను విజయ్ లాదేవి:.. ఈ ఉదయం వరకూ వీరిలో నేనెవరో ఒకళ్ళ పోకళ్ళం ఎరుగం యిప్పుడు ఎంతో ఆత్మీయులుగా మాట్లాడుకుంటున్నామ.. " విజయ్‌కుమార్ నిట్టూర్పు విడిచాడు.. " ఉత్తరాలు రాస్తూ ఉండండి కలవటమిది వచ్చినప్పుడు వీడ్కోలు తప్పకుండా పెట్టుకుందాం మమ్మల్ని కలుసుకుంటాను " అన్నాడు గడ్డి పిలానమ ఉన్న బాణ్ద అమెకు యిచ్చి

"వస్తాకుండా... నా అడ్రసు కూడా రాసుకోండి" అని అడ్రసు తన డైరీలో రాసుకున్నాడు వెన్నెల వెలుతురులో

విజయ్‌కుమార్ గుడ్‌నైట్ చెప్పి వెళ్ళిపోయాడు. మంజుల భారంగా నిట్టూర్చింది "నమ్మం సాధ్యదీనం" అనుకుంటూ

* * *

పదిహేను రోజులపాటు వివిధ కేంద్రాలలో నాట్యప్రదర్శనలు యిచ్చారు ప్రతిచోట ప్రశంసా వర్షంవరలు కురిపించారు సెనికులు, అధికారులూ కాని మంజుల మనసు మొదటి ప్రదర్శనరోజునే పోగొట్టుకున్నది

రామవాచార్య తన బృందంతో తిరిగి స్వస్థలం చేరుకున్నారు ఎనలేని సంతృప్తితో మంజులలో కలిగిన మార్పును ఆయన గ్రహించలేక పోయారు

విజయ్‌కుమార్ నుండి మొదటిసారి ఉత్తరం వచ్చినప్పుడు మంజుల మహదానందం పొందింది వెంటనే జవాబు రాసే సింది యిలా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే ఉన్నాయి. వారిద్దరికీ

తమకు తెలిసినంత వరకూ మంజుల ఉత్తరాలు రాయదగిన అవుడు ఎవరూ లేరు యిందుకు మందెన్నడూ యింత శ్రద్ధగా ఉత్తరాలు రాయటం, అందుకోవటం గురువుగారుగాని మిగతావారుగాని చూడలేదు కుమార్ నిజానికి పని సాగింపాడు అతనికి మొదటి నుంచీ మంజుల మీద మోజున్నది. కాని ఎదటవడి అమెకు తెలియజెప్పే ధైర్యం లేదు అతనికి

ఎట్టకేలకు సమాచారం సేకరించి గురువుగారి చెవులో ఊదేడు కుమార్ "ఎవరీ విజయకుమార్ జూనియర్ కమిషన్డు ఆఫీసర్ అని వకితులయ్యారు రామవాచార్య

మంజుల ప్రవరనలో కూడా ఆయనకు మార్పు గోచరించింది పరధ్యానం, పాలు మాలిక ఎక్కువయినాయి నర్తనశాలలోని కార్యక్రమాలపాలలో ఆమె ఆసక్తికి కనబరిచటం తక్కువయింది

రామవాచార్య యింకెంత మాత్రం ఆశ్చర్య పోయదలచలేదు ఆ రోజున అమె శ్రద్ధగా చదువుతున్న ఉత్తరాన్ని గమనించి అనుమయంగా అడిగారు " ఎక్కడి నుంచమ్మా ఉత్తరం:"

"విజయకుమార్ రాశారు... సేలవు మీద వాళ్ళ ఊరు వెళా యిక్కడ దిగుతారట: వచ్చే సోమవారమే వస్తున్నారు " అన్నది మంజుల అమిత సంతోషంగా

"ఎవరమ్మా విజయకుమార్" తాపీగా అడిగారు రామవాచార్య. ఆ ప్రశ్న తో మంజుల యీ లోకంలోకి వచ్చింది

"ఓహ్:...క్షమించండి బాబుగారూ... ఏ దో మాట్లాడాను విజయకుమార్ జె సి ఓ గా మిలిటరీలో పనిచేసున్నారు మనం వేసా ప్రాంతం వర్యటించినప్పుడు ఆ య న పరిచయమయ్యారు...అద్భుతమయిన కళాహృదయం అతనిది మంచి గాయకుడు కూడా."

"అయితే:... అతనికి మనసిచ్చానంటావ్:

మంజుల చెక్కిళ్ళు ఎరబారినయి అవనతవదనయై నిలుచుండిపోయింది

"అర్థమయిందమ్మా:" రామవాచార్య నిటూర్చాడు "మీయిద్దరి జీవితాలు ఎలా కలుసాయమ్మా: అతనా సెనికుడు, నివా నర్తకివి.. "

"అయనకోసంనాట్యకళాధాదననుత్యజిస్తానుమీ అన జఅయితే: " అన్నదిమంజుల

విషయం చాలా దూరం పోయిందను కున్నారు రామవాచార్య. ఇంతకాలం అదరించి పర్య నేర్పి పేరు ప్రతిష్ఠలు రావటానికి తోడ్పడిన గురువుకంటే ముక్కు మొగము తెలియని ఒక సామాన్య సైనికాధికారి ఈమెకు ఎక్కువయినాడు!!

వివాహం చేసుకోలేనిపక్షంలో అమెకు తగిన వరుడు తన కిమ్మలలోనే కొద్దిలుగా ఉన్నాడు పెపె వెదుగులకు మోసపోయి విజయ్‌కుమార్ మోజులోపడి ఆమె జీవితం నాశనం జేసుకోవటమే అవుతుంది పేమ గుడిది విచక్షణా జ్ఞానాన్ని నశింపజేస్తుంది.

తన అరవయి సంవత్సరాల జీవితం కళకేఅంకితంచేశాడు ఐహికకనుభాలకోసం తానెన్నడూ ఆశించలేదు ఆత్మనిగ్రహం ఉండేగాని కళాసేవసాధ్యంకాదు మంజుల అమాయకురాలు లోకజ్ఞానంలేదు ఈ ఆపదనుండి తప్పించడం తన కర్తవ్యం అనుకున్నారాయన

నర్తనశాలలో మరునాడుదయమే నమాజేశవరితారు శిష్యబృందాన్ని "ఎదే ఆదివారం కొండాయిలో మనస్సాక్షి నర్తనం ఏర్పాటుచేయవలసిందిగా ఆంధ్రనుహానశ వారినుండి ఉత్తరరవచ్చింది యింకో విషయమేమిటంటే ఇప్పుడు నిర్మాణంలోఉన్న హిందీచిత్రంలో మన నృత్య ప్రదర్శనకు అవకాశంఉన్నదని తలియజేశారు. అందుచేత మనం శుక్రవారమే బయలుదేరాలి" అని చెప్పారు రామవాచార్య

సోమవారంనాడు రాబోయేవిజయ్‌కోసం ఆశతో ఎదురుచూస్తున్న మంజులకు ఉసయిఉపువార్త అశనిపాతమయింది. విజయ్‌కుమార్ మంజులను సోమవారంనాడ కలవకోకుండా శెయ్యటమే తన ప్రధాన కర్తవ్యంగా భావించారు తరువాత విదానంగా ఆమెమనసుమార్చవచ్చుననిఆయన ఉద్దేశ్యం

"నేను బాంబే వెళ్ళను...ఎక్కడికి రాను...వెళ్ళలేను" అని పెద్దగా అరిచి నరబోయింది మంజుల

అందరూ కంగారుగాలేచి ఆమె చుట్టు గుమిగూడారు రామవాచార్య ఆమె తలను తనఒడిలో పెట్టుకున్నారు చల్లని నీరు తెప్పించి ఆమె మొహానచల్లారు ఆమె కొంచెం కుదిలింది

"యిక మీరందరూ వెళ్ళండి. తమెక పూర్తి విశ్రాంతి అవసరం" అన్నారు రామవాచార్య.

నరనశాల విశాలమయిన హాలులో గురువుగారు మంజుల మినహా అంతా వెళ్ళిపోయారు.

కొంతసేపటికి మంజుల తేరుకుని కళ్ళు విప్పిచూచింది.

"నన్ను క్షమించండి బాబుగారూ ఎన్నడూమీకు ఎదురుచెప్పనిదాన్ని ఈ రోజు మీమాటను ధిక్కరించాను." వెక్కి వెక్కి ఏడుస్తున్నది మంజుల

"ఊరు కోమ్మా: విశ్రాంతి తీసుకో. ముందు ఆరోగ్యం చూసుకోవాలమ్మా:"

"నా ఆరోగ్యం బాగానేఉన్నది బాబుగారూ:...మనసే బాగులేదు "

"అన్నీ బాగువడతాయి వెంగవడకు తల్లీ "

"మీకు యిష్టంలేని పనిని చేయవలసి నందుకు నేను చాలా బాధపడుతున్నాను కాని...మనసు నిగ్రహించుకోలేని బలహీనత నాలో ప్రవేశించింది...విజయ్‌కుమార్ చాలా గొప్పవ్యక్తి బాబుగారూ: ఆయన రాసిన ఉత్తరాలు సాధారణ ప్రేమలేఖలు కావు...మాఇద్దరినీ విడదీయకండి బాబుగారూ..." మంజుల ఏడుపూ అయన పాదాలమీద పడింది

"నీన్ను పెళి చేసుకుంటానన్నాకదా తల్లీ!"

"ఆయన అప్రయత్నంమీదనే ఇప్పుడు వస్తున్నారట "

"యింతదూరం వచ్చిందాకా నాకు ఎందుకు తెలియనీయలేదమ్మా: నీ సుఖాలకు నేను అడ్డువడతానని ఎందుకనుకున్నావు:

"ఏమిటో: మీతో చెప్పలేకపోయాను

"అనవసరంగా మనసు పాడుచేసుకోకు " అన్నారు రామవాచార్య భారంగా నిటూరుస్తూ

ఈ విషమసమస్య ఎట్లా పరిష్కారం అవుతుందో ఆయనకు అంతుపట్టలేదు అమె జీవితాన్ని సరిదిద్దవలసిన బాధ్యత తనమీద ఉన్నది యింతకాలం అమె మనసును గ్రహించలేకపోయినమాటనిజమే. విజయ్‌ను ఆమె వివాహంచేసుకుంటే అమె నేర్చుకున్న నాట్యకళఅంతా వృథా:" ఇదే ఆయన బాధ ఏంచెయ్యాలి: ఎట్లా పరిష్కరించాలి

నటరాజవిగ్రహం వైపుచూసా మనస్సులోనే ప్రార్థించారు

మధ్యాహ్నం ఆయనకు ఒకనీలంరంగు కవరు అందింది దాని పోస్టుమేన్ అది విజయ్‌కుమార్ రామవాచార్య పేర్రాసిన ఉత్తరం అదిచదువుకున్న రామవాచార్యకు మరోకొత్త సమస్య ఎదురయింది

విజయ్‌కుమార్ ఉద్యోగానికి రాజీనామా యిచ్చి వస్తున్నాడు మంజులను వివాహం చేసుకుని తనజీవితాన్ని కూడా ఆకోసమే అంకితం చేస్తాడట: గాయకుడుగానూ నాట్యశాస్త్రంలో తనకుగల కొలది పరిచయంతోనూ తమ బృందంతోపాటు నాట్యశాస్త్ర ఉడతభక్తి సేవచేయటానికి సంకల్పించాడట మంజుల ప్రేమకోసమే తనీ నిర్ణయానికి వచ్చినట్టరాశాడు

అనిశ్చితస్థితిలో రామవాచార్య నాట్యభంగిమలో ఎదురుగాఉన్న నటరాజ విగ్రహం వేపుచూశారు దీనంగా గిరజాశాంతిరుని వదనం ప్రవుల్లమయి చిరునవ్వుతో అంగీకార సూచకంగా కనిపించిందాయనకు.

మంజులపాదాల నవ్వాది విని వక్కకు చూచి దగ్గరగారమ్మని పిలిచి చేతిలోని ఉత్తరాని అమెకు అందించారు

"అదృష్టవంతురాలవు తల్లీ: మహాశంకరులవలె విజయ్‌కుమార్ నువ్వూ నుకుంగా మంగళప్రదంగా జీవించండి ఈకామతల్లికి సేవచెయ్యండి...అతనికి మన హృదయపూర్వక అంగీకారాన్ని తెలియజేద్దాము తల్లీ" అన్నారు రామవాచార్య

మంజుల ఆనందోద్వేగాలతో గురువుగారి పాదాలచెంత జారిపోయింది

ధరనుపాత్యాయుఁడెడొయొక్క కతుఱ మందు

ప్రాంత పరిమిత జనులకు పాతమిడును గాని; నత్కవితాజీవకళ మొనంగు సకల కాలమ్ములందు విశ్వప్రజలకు.

కా తానమ్మిత కర్ణపేయమె రసవాక్యమ్పూర్తితో నాప్పారి ధ్వన్యంతర్గర్భిత భావపూర్ణ రమణీయార్థశోభితమె విశ్వశ్రేయమనకై కవినత్కావ్య నిర్మాణ మొనర్చవలెనని కవికులగురువులు నుడివినారు తదనుగుణముగా కవితాజనని నారాధించుచు ధన్యులగు కవినతములలో "కవితిలక" శ్రీ తిరునగరి రామానుజస్వామి గారుత్తమస్థానమలంకరించిరి

"తిరునగరి"యను పేరుతో నఖిలాంధ్ర

మామిండ్ల రామగోఁడు

నరస పాఠక లోకమునకు సుపరిచితులై విలసిల్లినారు

వీరు నల్లగొండజిల్లా భువనగిరి తాలూకాలోఁగల జేగముపేట గ్రామ వాసవ్యులు బార్గాధర వైష్ణవ కులాలంకారులగు శ్రీమాన్ తిరునగిరి మనోహరస్వామి శ్రీమతి జానకి రామాంబ యను పుణ్యదంపతులకు శ్రీ పార్థివ నామ సంవత్సర జ్యేష్ఠమాస శుక్లాష్టమి 15 జూన్ 1945 నాడుదృష్టించిరి

"మానూగు మీసాల మాత్మయౌవనము నందే బి ఓ ఎల్; పట్టభద్రులై ఆలేరు జిలా పరిషదున్నత పాఠశాలలోఁ ప్రథానాంధ్ర భాషాపండితులుగా నియమితులై 1971 నుండి దచనా వ్యాసంగాదులను వెలువరించుచు ఆంధ్రవర కృష్ణాపత్రిక ఆంధ్రజ్యోతి, విశ్వరచన, చుక్కాని, జాగృతి స్నేహమంజరి, తెలుఁగురాజ్యము సాధన, సైనిక సమాచార్. ఇత్యాది పత్రికలలో వరివిగాఁ ప్రకటించిరి

ముదిత గ్రంథములు:— 1 శృంగార నాయికలు (పద్యకావ్యము) 2 బాలవీర (నీతిశతకము) దీనిని మంజరీ పబ్లికేషన్స్ మచిలీపట్నము వారు ప్రచురించిరి, నుమారు పదునెదు కథలు నిరువది వ్యాసములు వివిధ పత్రికలలో వెలువడెను.

అముదిత గ్రంథావళి — 1. తిరునగరి యమ్ (శతకము) 2 విరజాజి (ఖండకావ్యము) 3 శ్రీ వేంకటేశ్వర శతకము, 4 కావ్యమాల (ఖండకావ్యసంపుటి) 5, కథాగుచ్ఛము 6 కవితాకాహళి మున్నగునవి గలవు

దశవదములలో మహాజ్ఞ్యలకీర్తి జ్యోత్స్నలు దశదిశలు వెల్లివిరియగా నిర్విరామ కృషితో కవితా వ్యవసాయ మొనర్చుచు నుత్సాహముంకలు పేయగాఁగవితో ద్రేక విహంగమసంతాకాశ పీఠులలో స్వేచ్ఛావిహారి మొనర్చుచున్నది

భావపూరితమైన పద్యకవితతోఁబాటు రసవంతమైన గేయ, పద్యకవిత్వములను రచించి, నేటి కవితా పోకడలనవగాహన మొనర్చుకొని. ననాతనాధునిక కవిత్వములపై గౌరవాదరాభిమానములను ప్రదర్శించడము సమంజసముగానున్నది పూర్వాంధ్రమహా కవులలో బమ్మెర పోతనామాత్యుఁడు నన్నెచోడుఁడు అధునికులలో గుఱ్ఱము జాషువా దాశరథి. బాలగంగాధర తిలక్ ప్రభృతులీతని కభిమాన కవిమూర్ధన్యులు

భాగ్యనగరములోఁగల ఆంధ్ర విశ్వసాహితి నవ్యసాహితీ సమితి, మున్నగు సాహిత్య సంస్థలలో సన్నిహిత సంబంధము గలిగియున్నారు జాతీయ జాతర్యవిధిగా రచనాధ్యానంగమలను వెలార్చుడము సంప్రదాయకవిత్వమును రీతిని పోషించి నీతిదాయకములగు రచనలను వెలువరించడము వీరి నదాశయములు ఆధునిక సాహిత్య లోకమున నముచిత స్థానము సంపాదించుకొనవలెనని అభిలాష. "కీర్తియందును రక్తి" యుండడము సజ్జనుల లక్షణము గదా: వీరి మహోజ్జ్వల భవిష్యత్తు గలదని "కవి చక్రవర్తి" శ్రీ దాశరథి ప్రభృతులు జోస్యము జెప్పిరి తథాస్తు: నేటి కవితా ప్రపంచమునకధినేతలగు మహాకవులెందరో వీరికి ప్రశంసించి శుభాశీస్సుల నొసఁగిరి

"కవిలేవ పజాపతి:, యను కీర్తికలయువకవులకు కొన్ని అమూల్యసలహాలు నిచ్చిరి

"నీవు సామాన్యుఁడవే కాని;
నీకలము హిమవన్నగమును కదలింత గలదు
నీవు తిండిలేని వాఁడవే కాని;
నీ నేలలో అంగారము వండించగలవు

అఁడఇయానల ఆశ్లేషములలోని శైథిలంకారాలు కాదు! అల్లకల్లోలములోఁబడుచున్న జాతికి జాగృతి గీతములుకాదు నేటి సమాజములో నీవు ప్రజాకవివి! మునుతుకొనుచున్న దీకలుల తొంగిరవివి! పట్టాలుఁదప్పుచున్న నవనాగరికతా రైలును, సక్రమ పథములోనికి మళ్ళించుమనియు, భోగలాలసతను వాంఛించుచున్న యువతరమునకు పుణ్యాభావనము జేయుమనియు, రాగాంధతమస్సులోనికి వయనించుచున్న వారీలోకమున రాజీరు దమ్మలను జేయుమనియు, ప్రబోధ మొనర్చెను.

"ఆత్మకథ" యను కవితలో

"అందనిఅమృతభాండము! కై అ ఱులు సాచకుండ, అంబలినేయమృతమ్మని యారగించుచున్న వాఁడనేను. ఎననంత మానవుఁడను ఏదినాకు దుస్సాధ్యము:

నాస్వప్నములన్ని పండునట. భవితవైపుగాంగ మానసాతా జ్యోతిఁ బట్టి వయనించెది వాఁడనేను యని తన హృదయాంతరాళములోఁగల నదాశయ పరంపరనిందుఁబొందువఱచిరి

దౌర్జన్యమునెదిరించుట జీర్ణకుటీరములో నవజీవన రాగనదను సృష్టించుకొనుట ప్రకృతి శోభకు పరవశించు సౌందర్యపిపాసియగుట వెలుగులనేగాదు నలని రాతులను సైతము తనకనువుగా మలచుకొనుట పజాకోటి పదనమ్ములపై నవ్యతగాంచుటలివి వారి ఉత్తమ లక్షణములకు నిదర్శనములు.

వేదవారలకన్న చెమ్మలలోని వేదనను గుర్తెరిగి మానవతకు పునాదివేసి దానవతకు సమాధి గట్టవలెనని వీరి ఆకాంక్ష, దేశభక్తి పూరితములగు పెక్కు రచనలను వ్రాసిరి

"తిరునగరియన్" అను శతకము నేటి సమాజ వ్యవస్థకు దర్పణము పట్టిది ఇందులోననేక విషయములపై నిశితమగు సద్విమర్శన మొనర్చి సంస్కరణకు హితోపదేశమొనర్చుటకై ఆటవెలదులను నృత్యమొనరించుచున్న సరసుల నాట్లోదార్ణవ తరంగ డోలికలలో నూపిరి మచ్చునకు కొన్ని తిలకింపుఁడు.

"నేటి యువతికట్టు నీటెన "చెర్లీను"
నేఁత చీరలన్న లోఁతఁబట్టు
నగ్న వేషభాష నవ్యత చిహ్నమా,
తిరునగరిది మాట తిరుగులేదు

అచ్చతెలుఁగు వాఁడు నాంధ్రఁడనొల్లఁడు
బయట మాటలాఁడు పరుంభాష
ఆంధ్రులింట"నురుదు"అధికారభాషరా...
లక్షసబ్బురాయ లావణ్యమిగురించు
పొండు దిద్ది ముఖము పరిమళించు
మనసు దిద్దు సబ్బు మనకుఁగావలెనురా,
"ఐంద్యమున్నయంత నత్పంగుఁ
దెల్లాను

ఒక పక్కవనము నఁటొయ్యారముగఁ గుళ్కి
చెట్టు చెట్టుకుఁ బర్వచీరలిచ్చి
యొక ప్రక్క కొండల నాథోలగముగఁ దీర్చ
పాలాకమునుమ సంపదలుఁ బెంచి
యొక ప్రక్క నామ్రుతాలికలందు నెదదీర
నవవల్లభాలు మన్నన యొనంగి
యొక ప్రక్క ప్రజలందు నుత్సాహమును నింప
నవయుగాదులనెన్నో యవనికిచ్చి
వెతల మరవింపఁజేయు దేవతవు నీవు
నవతనరులందునింపు మానివిని నీవు
నీదు మధురాగమమ్ము ఉన్ని దమో. హృదయము మేల్కొల్పు కోటి వీణియలుమీటు

కవికలమొక దర్పణము అది చూపవలసినది సమాజ ప్రతిబింబము అనుచు తన కవితలలో చిత్ర ఉగతును మలచి ఈ పాలిత విశ్వమందు నెల్లజాతు లొకటేయని ఎదఁదఁ జెంచుకొని ముందుకు నడుగిడుచున్నాఁడీ కవియుంగవుఁడు గంగా నిర్ఝరిణి వేగముతోఁగదలివోవుచున్న కాలాశ్వమునకు కళ్ళెము వేసి కదము ద్రొక్కించుచున్నాఁడు

సమాజ కవిత్వప్రభాకానుదిండై స్నేహాకృత రసపూర్ణ మానసుండై, ప్రపంచిక పరజ్ఞానము నాకళించుకొని, యెదలను కదలింపఁజేయు మధుర కవితలను వెలార్చుచు ఉత్తమ కవియై యువపండిత నవరుఁడె, సత్కావ్య నిర్మాతయై విరాజిల్లు "కవితిలక" శ్రీ తిరునగరిరామానుజస్వామి పడిపోవుచున్న సమాజ వ్యవస్థకు వందిళ్లు వేయడమునకై, విడిపోవుచున్న సమైక్యతాముడులను బిగించి, ఐక్యత నిలువడమునకైకంకణము గట్టుకొని కవి వీరులనిపించుకొన్నారు

శాస్త్రోదనము జీర్ణముగాక పడకపై పొరలెడి జల్సారాయుళ్ళ ప్రియురాండ్ర కీగన్నుల సొంపులను వర్ణించడమే కవి లక్షణము గాదు గంజినీళ్ళు గతుకుచున్న గతిలేని తాటాకుల పూరింటి కాంతల కన్నీళ్ళలోని నిర్భాగ్య నిస్వనాలు కవితా ధ్వనులు కావలె నంటున్నారు.

ఉన్నత కవితాదర్శములు గలిగి, సాహిత్య సంస్కారముతో వెలిగి ధన్యుఁడయినాడు. మా "తిరునగరి"

"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి...!"

కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడు కోండి. చెడు శ్వాసను అరికట్టండి !

పాతకాలపు బరకగా ఉండే పళ్ల పొడులు మీ చిగుళ్లను, దంతాలకు చెరుపు చేస్తాయి, పళ్లపైనుండే ఎనామెలను అరగదీస్తాయి. కాల్గేట్ టూత్ పౌడరు అతి మెత్తగా ఉంటుంది. కాని తోమునపుడు విప్పు పదార్థం మీ పళ్ల మీది పాచి పొరలను తొలగిస్తుంది. వాటిని తెల్లగా శుభ్రంగా చేస్తుంది. అది మీ చిగుళ్లను వ్యాధులుగా తోముతుంది. కాల్గేట్ లోని పుష్కలమైన నురగను నిష్క్రియ పళ్ల సందుల లోపలి పొడుకొనిపోయి చెడు వాసనను, దంతక్షయ కారకమైన సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. అందువల్లనే, కాల్గేట్ టూత్ పౌడరు చెడు శ్వాసను తక్షణమే అరికట్టి దంతక్షయమును నివారిస్తుంది. కాని పళ్లని, తళ్లాసకరమైన మరిని మీదెంతో మెరుపుతుంటాయి కూడా!



...పాడుపైన అధునాతన దంత సంరక్షణ ఉండగా, పాత కాలపు పళ్ల పొడి వాడటం దేనికి!

మీ కుటుంబం కోసం, ఎకానమీ సైజు కాల్గేట్ టూత్ పౌడరు కొనండి ఈ నాడే! నెలల తరబడి వస్తుంది ఒక డబ్బా!

TP. 6.19 Tl.

ఇంకో బిడ్డ కావాలనుకునే ముందు

ఆలోచించండి

ఇప్పుడున్న బిడ్డ సంరక్షణ గురించి శ్రద్ధ వహించరూ?



జీవనాధారమైన పాలు, దుస్తులు, ఆట వస్తువులు, పుస్తకాలు....మీరు ఇవన్నీ అమెకు కావాలనుకునేవి. అయితే ఇంకో బిడ్డ అప్పుడే పుట్టినమవుతే, ఇది సాధ్యపడక పోవచ్చు. అందుకని మరోబిడ్డ అంత త్వరితంగా అక్కరలేదని అనుకోరూ?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు కచ్చితంగా ఇదే అనుకుంటున్నారు. అన్ని విధాల సంసిద్ధంగా వుండేవరకూ, వారు ఇంకోబిడ్డ ఆగమనాన్ని వాయిదా వేసుకుంటున్నారు. మీరు కూడ నిరోధ్ సహాయంతో వారిపలె చేసుకోవచ్చు. నిరోధ్‌ని వాడటం ఎంతో సులువు, మరకితమూ అవటంచేత, పురుషుల నంతాన నిరోధక రబ్బరు తొడుగుగా ప్రపంచమంతటా పేరు పొందింది. ఈ రోజే ఒక ప్యాకెట్టును ఎందుకు కొనకూడదు?

అన్ని చోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమవుతున్నాయి. ఎందుకంటే దాని ధర ప్రభుత్వ సహాయం ద్వారా తక్కువగా వుంచబడింది.

ఇంకో బిడ్డ కావాలనుకునేవరకూ,

నిరోధ్ వాడండి.

లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సుఖమైన సంతాన నిరోధక తొడుగు!

ఆస్థిర్ పర్సెంట్లు, మంచుల పాపుడు, కిరాణా దుకాణాలు, కిళ్లీకొట్లు మొదలగు చోట్ల అమ్మబడుతుంది.

రంగేళి రాజా

కథానాయకుడి మేనమామ చెల్లెలు కర్త అనే వాలికూడా లేకుండా కథానాయకుడి తండ్రిని హతమారుస్తాడు. హతుడి నమ్మినబంటు ఒకడు ఉన్నాడని హంతకుని అభ్యర్థన— అంటే సంపద చేతిక్కించుకోవడం— నెరవేరదు. అయితే హత్య చేసినది ఆ నమ్మినబంటుగా చలామణి అవుతున్న వ్యక్తేనని ఋజువైన్ని నమ్మిసాగుతుంటాడు కథానాయకుడు. ఆయన తల్లి కూడా నమ్ముతారు.

కథానాయకుడు సకల విద్యలు పూర్తి చేసుకున్న తర్వాత తండ్రి హత్య, హతుడిపై పగ పొందించవలసిన ఆయన పవిత్ర ధర్మం గురించి మేనమామ సందర్భపడుతూ బోధిస్తాడు

తల్లి వద్దన్నా వినక కథానాయకుడు ముక్కుమాటిగా బయల్దేరి కథానాయకురాలి కౌగిట్లో వాలి, మొదట మర్యాదలో తర్వాత ప్రేమలో పడతాడు కథకోసం కథా నాయకురాలే హంతకుడని అనుమానించబడుతున్న వ్యక్తి కూతురు కావడం, అసలు హంతకుడు ఆమెను తన కొడుక్కు పెళ్ళిచేసుకోవాలని యత్నించడం, కథా నాయకుడిని బంధించడం క్రూరంగా హింసించడం చివరకు దుష్టులు తమ వేళ్ళతోనే తమ కళ్ళు పొడుచుకోవడం ప్రేమికులు కలుసుకోవడంతో కథ సుఖాంతమవుతుంది

ఇది ఏ జానపద చిత్రం కథయినా కావచ్చు కాని వస్తుతః రాజ్యం పిక్చర్స్ వారి "రంగేళి రాజా" అనే సాంఘిక చిత్రం కథ ఇందులో నాగేశ్వరరావు కథా నాయకుడు, లక్ష్మీరాజ్యం ఆయన తల్లి. ముక్కామల ఆయన మేనమామ. గుమ్మడి ఆయన తండ్రికి తుదిఘడంగా ఉన్న రామదాసు. సత్యనారాయణ దుష్టుడైన మేనమామకు తగిన కుమారుడు

చిత్రంపేరు "రంగేళిరాజా" అని ఉన్నా అరంభంలో కళాశాలలో ప్రదర్శించిన నాటకంలోతప్ప కథానాయకుడు రంగేళితనం ఎక్కడా కనిపించదు

దర్శకుడు సి యస్ రావు సమర్థుడు గనుక బొట్టోర్ దృశ్యాలతో పాటుతో సంబంధంతో చిత్రం చకచకా సాగిపోతుంది సంగీతప్రియులను ఆకర్షించినా ఆశ్చర్యం లేదు

ఈచిత్రంలో మంచి గురించి చెప్పుకు వేడప్పుడు పెద్దరాజాబాద్ నగరంలోని అనేక ప్రాంతాలను నగర పరిసరాలలోని, పార్కులలోని దృశ్యాలను సమృద్ధిగా చక్కగా వినియోగించుకోవడాన్ని గురించి పేర్కొనాలి ఫైటెల్స్ కుబ్యాక్ గౌండ్ కూడా నగరంలో దృశ్యాలను బాడుకున్నారు కమల్ హాసన్ ఛాయాగ్రహణ దర్శకుడు కమిడి పాటి మాటలు వ్రాశారు

మంటసాల సంగీత దర్శకత్వం వహించారు

చిత్రం ప్రీమియర్ షోను ఆంధ్రప్రదేశ్ సినీ గోయర్స్ అసోసియేషన్ సహాయార్థం విడుదల తేదీకి ఒక రోజు ముందు ఏర్పాటు చేశారు

* * *

డి.వి.యస్. వారి కొత్త చిత్రంలో వాణిశ్రీ

డి వి యస్. ప్రొడక్షన్స్‌వారు కె విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రంలో రామారావు. వాణిశ్రీ, జగ్గయ్య, శోభన బాబు ఛాయాదేవి, రాజబాబు, రామలింగయ్య దేవిక రమాప్రభ శాంతకుమారి నటవర్గంలోని ముఖ్యులు నారాయణరెడ్డి పాటలకు టి వి రాజు స్వరకల్పన చేశారు. ఎన్ లాల్ ఛాయాగ్రహణ దర్శకుడు జూనియర్ సముద్రాల రచయిత

చిత్రభూమి

అర్ధాంతర ఎన్నికలలో నెగ్గిన ఫిలిమ్ ప్రముఖులు

లోక్‌సభకు, కొన్ని రాష్ట్రాల విధాన సభలకు జరిగిన అర్ధాంతర ఎన్నికలలో పలువురు ఫిలిమ్ పరిశ్రమ ప్రముఖులు ఎన్నికైనారు. లోక్‌సభకు ఎన్నికైన వారిలో దర్శకనిర్మాత వి కె ఆదర్శ్ సోదరుడు నిర్మాత అయిన ఆర్ మృత్ సహకారి పంపిణీదారు, పదర్శకుడు అయిన ఎస్ కె. నంఫీ తమ రచయిత దర్శకుడు అయిన ముదసోవిముదన్ ఉన్నారు. దాత్య మెంటరీ చిత్ర నిర్మాత రాష్ట్రపతి కుమారుడు అయిన శంకర్‌గిరి వోడా లోక్‌సభకు అధికార కాంగ్రెస్ టిక్కెట్టుపై ఎన్నికైనారు.

తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికైన ఫిలిమ్ ప్రముఖులలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఆగ్రనటుడు ఎం. జి రామచంద్రన్, నిర్మాత రామా అరంగణ్ణల్, నిర్మాత కోవల్ చెజియన్ ఉన్నారు.

ప్రచార్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన శ్రీ రామూకరియల్ ఓడిపోయారు. ఐ ఎస్ జోహార్ బొంబాయిలో చివరి క్షణంలో ఉపసంహరించారు. నటుడు తిలోక్‌పూర్ కమారుడు వికిపూర్ కాన్పూరు నుంచి పోటీచేసి ధరావతు కోల్పోయారు

ఈ ఎన్నికలలో పలువురు ఫిలిమ్ ప్రముఖులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు దిలీప్‌కుమార్, జాల్‌రాజ్‌సహానీ, కె.ఎ. అబ్బాస్ జాన్‌నిసార్ పేష్ధవన్ తెలుగునటుడు ఉగ్రయ్య అధికారికాంగ్రెస్ తరపున ఎన్నికల ప్రచారం చేశారు రాజకపూర్ తమ వియ్యంకుడైన పారిశ్రామికవేత్త నందా తరపున ప్రచారం చేశారు కాని ఆయన ఓడిపోయారు పలువురు తెలుగు నటీనటులు ప్రత్యక్షంగా నియోజక వర్గానికివెళ్లి ప్రచారంచేయకున్నా బందరునుండి లోక్‌సభకు పోటీచేసిన కిడ్యుద్వల్లిదేవి తరపున వ్యతికా ముఖంగా ప్రచారంచేశారు. విద్యుద్వల్లి దేవి తలుగు నటి కాంచన తల్లి వైజయంతీమాల ఈ ఎన్నికలలో జనసంఘం తరపున ప్రచారంచేశారు తమిళ రచయిత దర్శకనిర్మాత నటుడు నాటకకర అయిన 'చో'రిల్లిలో జనసంఘంఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నారు

తమిళనాడులో ఎం.జి. రామచంద్రన్ వర్గీయులు డి ఎం కె తరపున కాజా గణేశన్ వగైరాలు పాల్గొన్నారు ప్రచారంచేశారు మళయాళీనటులు ప్రేమ్ నజీర్ వీరు కూడా పాతికాంగ్రెస్‌తరపున ప్రచారం చేశారు

పశ్చిమబంగాలో తన భర్త నటుడి నజీర్ తరపున ప్రచారంచేసినది కాని ఆయన ఓడిపోయాడు

* * *

పద్మిబాయి మృతి

ముక్తి చిత్రాల హీరోయిన్‌లలో అగ్రగణ్యురాలైన పద్మిబాయి బొంబాయిలోని తమ నివాసగృహంలో గత సోమవారం నాడు మరణించినది శ్వాసావ్యాధులతో ఆమె పోషణా బాధ్యత ఏపిసూపచ్చిన చలనచిత్ర కళాకారుల సంఘంవారి ఆమెఅంత్యక్రియలకుకూడా జరిపించారు.

* * *

నారంగ్ నిర్మిస్తున్న మూడు హిందీ చిత్రాలు

దర్శక నిర్మాత యస్ డి నారంగ్ ఏకకాలంలో మూడుచిత్రాలు నిర్మానారు అచిత్రాలపేర్లు ఇవి "బాబుల్‌కి గలియాం", "నరిగమ్", "బిల్ కెకినారె",

నారంగ్ మహాబలేశ్వర్ ప్రాంతంలో 15 రోజులపాటు బొట్టోర్ దృశ్యాలను చిత్రీకరించి బొంబాయికి తిరిగి వచ్చారు ఈబొట్టోర్ షెడ్యూలులో నంజయ్ హేమమాలిని, సోనియాసాహానీ, శత్రుఘ్న సిన్హా, మన్‌మోహన్‌కృష్ణ మొదలగువారు పాల్గొన్నారు

కిషోర్‌కుమార్ ఆశాలోంస్లేపాడినపాటను ఈషెడ్యూలులో చిత్రీకరించారు

'బాబుల్‌కి గలియాం' లో టి జయశ్రీకి కూడా ఒక పాత్ర ఇచ్చారు చిత్రం సగం పూర్తిఅయింది దీనిని ఈస్ట్‌మన్ కలర్‌లో నారంగ్ కంబైన్స్ బేనర్‌క్రింద నిర్మిస్తున్నారు

రెండవ చిత్రం 'నరిగమ్' రెయిన్‌బో మూవీస్ బేనర్‌క్రింద నిర్మిస్తున్నారు ఈ చిత్రంలో రేఖ కథానాయిక ఈ చిత్రానికి విహార్‌లేకవద ఒక సన్నివేశం చిత్రీకరించడానికి కొండచిలువను తీసుకుని వెళ్లారు అది మాడింగ్ ప్రారంభమైన వదుపటి ఇంటలో ఇక్కడ ఆచుపాము బుసలుకొడుతూ వచ్చినది కేమెరా స్విచ్ ఆన్ చేసిఉన్నందున ప్రాచురావడం, జనం పరుగెత్తడం అంతా ఫిల్ము అయింది ఈ చిత్రానికి నారంగ్ దర్శకుడు

బిల్ కి కినారె చిత్రం కూడా ఈస్మన్ కలర్ చిత్రం ఈ చిత్రానికి కూడా వెన్నరస్ మాల్వ్‌వద్ద బొట్టోర్ దృశ్యాలు చిత్రీకరించారు. వినోద్‌మెహ్రా కారులో పడుతుండే వెనుకసీటులో అమ్మాయిశవం కనిపిస్తుంది ఆధునిక దుస్తులు ధరించిన ఆ అమ్మాయిని ఎవరో లేవదీసుకుపోయిన సూచనలు కనిపించి వినోద్ షాక్ తింటాడు ఈ సన్నివేశాన్ని చిత్రీకరించారు దీనిని నారంగ్ ఫిలిమ్స్ బేనర్‌క్రింద నిర్మించారు. దీనికి నారంగ్ దర్శకుడు

సంగీతం రికార్డింగ్ పని సంభవం

బొంబాయి చలనచిత్ర సంగీత దర్శకులు సినీ మ్యూజిక్ డైరెక్టర్ల అసోసియేషన్ నుండి విడిపోయి సినీ కంపోజర్స్ గిల్డ్ అని పేరిన సంఘం పెట్టుకున్నందున వారితో సహకరించగూడదని సినీ సంగీత కారులను వెస్టర్న్ ఇండియా సినీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆదేశించడంతో బొంబాయిలో వారం రోజులుగా సంగీతం రికార్డింగ్ కార్యక్రమాలు సంభవించిపోయాయి

సంగీత దర్శకులు చేపట్టే చిత్రాలకు పరిమితి విధించనందున వారు అసోసియేషన్‌లో నుండి విడిపోయి గిల్ పెట్టుకున్నారు. నేడు మార్చి 21 న సంగీతకారులు సమావేశపై మందు చర్యల గురించి ఆలోచిస్తారు.

* * *

అత్తలూ-కోడళ్లకు బొట్టోర్ దృశ్యాలు

పట్నవాసం పావనకు అలవాటుపడిన అత్త సుందరమ్మ పొలాలుచూసుకోడానికి పల్లెటూరు వచ్చింది కోడుకు చందం ప్రయోగ్ చేస్తున్న ఆ కారు బురదలో కూరుకుపోయింది చందం దిగికారు తోశారు కాని కదలలేదు.

"లాభంలేదమ్మా. ఇక నడచి వెళ్ళాల్సిందే" అన్నాడు చందం

సుందరమ్మ ఇక అంతేనా అన్నట్లు నీరసంగా కూలబడింది

అంతలో పల్లెటూరి పడుచు జానకి కలలా నవ్వుతూ వచ్చింది. "ఎం అత్తమ్మ నేను బండికడానందే వద్దన్నావ్ బ్బుడున వచ్చి నరున బురదలో ఇరుక్కున్నావ్ చిలిపిగా గేలిచేసింది మేన కోడలుజానకి

చురుక్కుమంది సుందరమ్మకు "నరి నరే...చెప్పాబ్బాబ్...ఈ లే అర్థులే" అందుకే ముదనష్టపు పల్లెటూళ్లంటేనాకనలే మంట మాయదారి పల్లెటూళ్లు! హుహు.. తప్పుకో...అని రుసాయించింది మేన కోడల్ని.

పల్లెటూరిని తిడుతున్నందుకు ఆ పల్లె పడుచు వళుమండింది

"పుట్టినవూరిని తిట్టేవారికి పుట్టగతుల్లేవత్తమ్మా రామా. కృష్ణా అనే సమయంలో రంగద్దాలాండుకు"

పాడీపంటలు అందించే పల్లెసుతిరుతా వెంకడు అనిపాడుతూ, ఆడుతూ సుందరమ్మను వచ్చనిపొలంలో తరిమి. తరిమి ఉండికలింది వెనకోదలి చిలిపిచేష్టలకు అత్తమ్మ హడలిపోయింది. ఏమీచేయలేక చందం నిల్చుండిపోయాడు.

